


# చైతన్యరథం




సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

జీమా పరిహారం అడిగిన అన్నదాతలపై కేసులు సిగ్గుచేటు. నష్టపోయిన పంటకు పరిహారం అడిగిన అన్నదాతలపై అనంతపురం జిల్లాలో కేసులు పెట్టడం జగన్ ప్రభుత్వ అహంకారానికి, రైతు వ్యతిరేకపోకడలకు నిదర్శనం. బీమా కోసం రోడ్డెక్కారని ఉరవకొండలో రైతులపై కేసులు పెట్టడం దారుణం - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER



జీమా పరిహారం అడిగిన

## అన్నదాతలపై కేసులు సిగ్గుచేటు

### చంద్రబాబు మండిపాటు

అమరావతి: నష్టపోయిన పంటకు పరిహారం అడిగిన అన్నదాతలపై అనంతపురం జిల్లాలో కేసులు పెట్టడం జగన్ ప్రభుత్వ అహంకారానికి, రైతు వ్యతిరేక పోకడలకు నిదర్శనమని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు మండిపడ్డారు. బీమా కోసం రోడ్డెక్కారని ఉరవకొండలో రైతులపై కేసులు పెట్టడం సిగ్గు చేటు అన్నారు. మీ పాలనలో నాలుగేళ్లుగా సాగు సబ్సిడీలు లేవు... గిట్టుబాటు ధరలు లేవు... ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులు లేవు... ఉన్నది కేవలం ప్రశ్నించిన రైతన్నలపై కేసులు మాత్రమే. రైతుకు కష్టం వచ్చిన ప్రతిసారీ తెలుగుదేశం ప్రభుత్వం బాసటగా నిలిచింది. విపత్తులు, కరువు సమయాల్లో రైతును ఆదుకునేందుకు ఇన్సూరెన్సు, ఇన్‌పుట్ సబ్సిడీ వంటి పాలసీలు తెచ్చి అండగా నిలబడ్డాం. ముగిసిన వ్యవసాయ సంవత్సరంలో పంటలకు ఎంత బీమా కట్టారో... ఎంత నష్టం జరిగిందో... ఎంత మంది రైతులకు ఎంత పరిహారం చెల్లించారో... వివరాలు చెప్పగలరా? పంటలకు ఇన్సూరెన్స్‌పై నాడు సాక్షాత్తూ అసెంబ్లీలో వచ్చి అబద్ధాలు చెప్పి... రైతులను వంచించి దొరికిపోయిన మీరు... నేడు రైతులపైనే కేసులు పెట్టి అరాచకానికి అడ్రస్‌గా మారారు. కేసులు పెట్టినందుకు అన్నదాతలకు క్షమాపణ చెప్పి, బీమా సమస్యను పరిష్కరించాలని ట్విట్టర్‌లో చంద్రబాబు డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న రైతులను పోలీసులు అరెస్టు చేస్తున్న దృశ్యాలను పోస్ట్ చేశారు.

## రాష్ట్రమా.. రావణ కాష్టమా?

**కరుణామయుడిలా ఎంత నటించినా.. క్రూరమైన వ్యక్తిత్వం బయటపడుతూనే ఉంటుంది**

**నాలుగేళ్ల నరకంపై మలి విడత ప్రచారం ◆ ట్విట్టర్‌లో వీడియో విడుదల చేసిన చంద్రబాబు**

అమరావతి: నాలుగేళ్ల నరకం ప్రచారోద్యమాన్ని టీడీపీ అధినేత చంద్రబాబు ట్విట్టర్‌లో మరోసారి ప్రారంభించారు. ఇందులో భాగంగా టీడీపీ కార్యకర్తల హత్యలను ప్రస్తావిస్తూ బుధవారం ట్విట్టర్‌లో వీడియో విడుదల చేశారు. రాష్ట్రంలో కేవలం వారం రోజుల వ్యవధిలో జరిగిన నేరాలపై నాలుగేళ్ల నరకం అంటూ కొద్ది రోజుల క్రితం చంద్రబాబు తొలి వీడియో విడుదల చేశారు. రాష్ట్రంలో పెరిగిపోతున్న హత్యా రాజకీయాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ బుధవారం మరో వీడియో విడుదల చేశారు. సీఎం జగన్ ఎంత సున్నితంగా మాట్లాడటానికి ప్రయత్నించినా, కరుణామయుడిలా మరెంత నటించినా లోపలున్న కూరమైన వ్యక్తిత్వం బయటపడుతూనే ఉంటుంది.. ఆ వ్యక్తిత్వమే ఆయన అనుచరులకు మార్గదర్శకత్వం అవుతుంది. అదే రాష్ట్రాన్ని రావణకాష్టంలా మారుస్తుంది.. అంటూ ఆ




బాబు ట్విట్టర్‌లో విడుదల చేసిన వీడియో

వీడియోకు చంద్రబాబు వ్యాఖ్యలు జోడించారు. మంగళగిరికి చెందిన ఉమా మహేశ్వర యాదవ్, పల్నాడులో చంద్రయ్య, జల్లయ్య, ప్రొద్దుటూరులో నందం సుబ్బయ్య, కర్నూలులో మంజుల సుబ్బారావు హత్యలను వీడియోలో ప్రస్తావించారు. వైసీపీ హింసా రాజకీయాలను పేర్కొంటూ ఇది రాష్ట్రమా.. రావణ కాష్టమా? అని చంద్రబాబు ప్రశ్నించారు.



జగనోరా వైరస్

## అన్ని వ్యవస్థలను నాశనం చేసింది!

- ఆ వైరస్‌కు వ్యాక్సిన్ చంద్రబాబునాయుడే!
- జె-ట్యాక్స్ వల్లే విద్యుత్ బిల్లులు అమాంతం పెరుగుదల
- ఆర్యవైశ్యులు స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునేలా చూస్తాం
- బియ్యం ఎగుమతులపై పార్లమెంటులో పోరాడతాం
- వ్యాపారులతో ముఖాముఖిలో యువనేత నారా లోకేష్

4

యువగళం పాదయాత్ర | ఇప్పటి వరకు నడిచిన దూరం: 1917.1 కి.మీ. | 5-7-2023 నడిచిన దూరం: 15.9 కి.మీ.

చైతన్యరథం

# 1900 కి.మీ.ల మజిలీకి చేరుకున్న యువగళం పాదయాత్ర

- ధాన్యం ఆరబోత ఫ్లాట్ ఫారాల నిర్మాణానికి లోకేష్ శిలాఫలకం
- కోవూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఉత్సాహంగా పాదయాత్ర



కోవూరు: యువగళం పాదయాత్ర 147వరోజు కోవూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఉత్సాహంగా సాగింది. పాలుచింతల క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభం కాగా, అడుగడుగునా యువనేతకు జనం నీరాజనాలు పలికారు. భారీ గజమాలలతో యువనేతను గ్రామాల్లోకి స్వాగతించారు. మహిళలు హారతులు పట్టి, గుమ్మడికాయలు కొట్టి దిష్టితీస్తూ అభిమానాన్ని చాటుకున్నారు. బాణా సంచా మోతలు, డప్పుశబ్ధాలతో పాదయాత్ర హోరెత్తింది. రాష్ట్రంలో అరాచకపాలనను అంత మొందించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర... జనప్రభంజనంగా మారి లక్ష్యం దిశగా దూసుకుపోతోంది. కోవూరు నియోజకవర్గం పాలుచింతలలో పాదయాత్ర ఈరోజు 1900కి.మీ. మైలురాయిని చేరుకుంది. ఈ సందర్భంగా అధికారంలోకి వచ్చాక రైతులు పండించిన ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా ప్లాట్ ఫారాలు నిర్మిస్తానని హామీ ఇస్తూ, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. దీనివల్ల ఈ ప్రాంత వరి రైతాంగం పండించిన ధాన్యం నాణ్యత మెరుగుపడి మార్కెట్‌లో మంచి ధరకు విక్రయించుకోవడానికి అవకాశం కలుగుతుంది. ఇదిలావుండగా దారిపొడవునా ప్రజలనుంచి యువనేతకు వినతులు వెల్లువెత్తాయి.

సమస్యలను ఓపిగ్గా విన్న యువనేత మరో ఏడాదిలో రాబోయే చంద్రన్న ప్రభుత్వం అందరి సమస్యలకు పరిష్కారం చూపుతుందని భరోసా ఇచ్చా ముందుకు సాగారు. పాలుచింతల నుంచి ప్రారంభమైన పాదయాత్ర... పడుగుపాడు, కోవూరు, మండబయలు, గుమ్మలదిబ్బ, పాతూరు, దామరమడుగు, ఆర్ఆర్ నగర్, కాగులపాడు, రేబాల మీదుగా చెల్లాయపాలెం విడిది కేంద్రానికి చేరుకుంది. 147వ రోజున యువనేత లోకేష్ 15.9కి.మీ. పాదయాత్ర చేశారు. ఇప్పటి వరకు యువగళం పాదయాత్ర 1917.1 కి.మీ. మేర పూర్తయింది. గురువారం సాయంత్రం 5గంటలకు బుచ్చిరెడ్డిపాలెం జంక్షన్‌లో జరిగే బహిరంగసభలో యువనేత లోకేష్ ప్రసంగిస్తారు.

# కోవూరులో ప్రకంపనలు సృష్టిస్తున్న యువగళం

**నారా లోకేష్ సమక్షంలో 200 మంది పార్టీలో చేరిక**






యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర కోవూరుఅసెంబ్లీ నియోజకవర్గంలో ప్రకంపనలు సృష్టిస్తోంది. నియోజకవర్గంలో పాదయాత్ర ప్రారంభానికి ముందే మంగళవారం సాయంత్రం పాలుచింతల క్యాంప్ సైట్‌లో వైసిపికి చెందిన కీలక నాయకులు, వారి అనుచరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. యువనేత లోకేష్ వారందరికీ పసుపుజెండాలు కప్పి, సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్రంలో నెలకొన్న అరాచకపాలనపై పోరాటానికి టిడిపి సిద్ధాంతాలకు కట్టుబడి వచ్చే వారెవరినైనా పార్టీలోకి స్వాగతిస్తామని చెప్పారు. కొడవలూరు మండలం కమ్మపాలెంకు చెందిన వైఎస్సార్ సిపి రాష్ట్ర రైతువిభాగం కార్యదర్శి, రూరల్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరక్టర్ నాపా వెంకటేశ్వర్లునాయుడు 200మంది అనుచరులతోవచ్చి లోకేష్ సమక్షంలో టిడిపి తీర్థంపుచ్చుకున్నారు. పార్టీలో చేరిన ప్రముఖుల్లో కె.కిషోర్, ఎన్.అమరయ్య, మల్లిఖార్జున, ఎన్.బాలకృష్ణ, ఎన్.రామారావు, సాదు శ్రీకాంత్,కన్నం చైతన్య, ఆనంద్,కుందుర్తి నాగేశ్వరరావు, కుందుర్తి ఏసోబు, కుందుర్తి కోటయ్య, కుందుర్తి ఇస్రాయిల్, గరిక నరసింహారావు, ఉండ్రాళ్ల ఏలియేజర్, ఎ.పెంచలనాయుడు తదితరులు ఉన్నారు.



చైతన్యరథం

# జగనోరా వైరస్ అన్ని వ్యవస్థలను నాశనం చేసింది!

- ఆ వైరస్‌కు వ్యాక్సిన్ చంద్రబాబునాయుడే!
- జె-ట్యాక్స్ వల్లే విద్యుత్ బిల్లులు అమాంతం పెరుగుదల
- ఆర్యవైశ్యులు స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునేలా చూస్తాం
- బియ్యం ఎగుమతులపై పార్లమెంటులో పోరాడతాం
- వ్యాపారులతో ముఖాముఖిలో యువనేత నారా లోకేష్



కోవూరు: కరోనా కంటే ప్రమాదకరం జగనోరా వైరస్, అన్ని వ్యవస్థల్ని జగనోరా వైరస్ నాశనం చేసింది, వ్యాపారస్తులు కూడా జగనోరా వైరస్ బాధితులేనని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. కోవూరు అసెంబ్లీ నియోజకవర్గం సాలుచింతల క్యాంప్‌సైట్‌లో వ్యాపారులతో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో యువనేత లోకేష్ మాట్లాడుతూ... జగనోరా వైరస్‌కి వ్యాక్సిన్ చంద్రబాబు నాయుడు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ఎటువంటి ఇబ్బంది లేకుండా వ్యాపారస్తులు వ్యాపారాలు చేసుకునేవారు.జగన్‌పాలనలో క్రాప్ హాలిడే, ఆక్వా హాలిడే చూశాం. త్వరలో వ్యాపారస్తులు బిజినెస్ హాలిడే ప్రకటించే ప్రమాదం ఉంది. జగన్ సొంతపార్టీ నాయకుడు సుబ్బారావు గుప్తా బండిలో గంజా యి పెట్టి వేధించారు. చెత్త పన్ను, బోర్డు పన్ను, విద్యుత్ ఛార్జీలు,ప్రొఫెషనల్ టాక్స్ పెంచి వ్యాపారస్తులను వేధించాడు జగన్. చెత్త పన్ను కట్టకపోతే చెత్త తీసు కొచ్చి షాపుముందు పొయ్యడం దారుణం. టిడిపి అధికారంలోకివచ్చాక అమరావతిలో రోశయ్యగారి సేవలు గుర్తు ఉండేలా మ్యూజియం ఏర్పాటు చేస్తాం. ఆర్య వైశ్యుల కార్పొరేషన్ బలోపేతంచేస్తాం. ఆర్యవైశ్యుల సంఘం వ్యవహారంలో రాజకీయ జోక్యం లేకుండా చేస్తాం. ఆర్య వైశ్యుల ఆస్తులకు రక్షణ కల్పిస్తాం.

## బియ్యం ఎగుమతులపై కేంద్రంతో పోరాడతాం

రైస్ మిల్లర్ల సమస్యలు నాకు తెలుసు. జగన్ రైస్ మిల్లర్లను వేధిస్తున్నాడు. పన్నులు, సెస్ పెంచేసి ఇబ్బంది పెడుతున్నారు. జగన్ పెంచేసిన పన్నులు అన్ని తగ్గిస్తాం. కాస్ట్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే కాన్సెప్ట్ తీసుకొచ్చి వ్యాపారాలు చేసుకోవడానికి అయ్యే ఖర్చులు తగ్గిస్తాం. బియ్యం ఎగుమతులు కోసం కేంద్రం వసూలు చేస్తున్న పన్ను తగ్గించేలా మా ఎంపీలు పోరాటం చేస్తారు.జగన్ విద్యుత్ ఛార్జీలు 9సార్లు పెంచాడు. రకరకాల పేర్లు చెప్పి బాదేస్తున్నాడు. సర్‌ఛార్జ్ కాదు జే ఛార్జ్ వలనే విద్యుత్ బిల్లులు అంతగా పెరిగిపోయాయి. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తాం. జగన్ పాలనలో పెట్రోల్, డీజిల్ ధరల్లో ఏపి నంబర్ 1 గా ఉంది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పెట్రోల్, డీజిల్ పై పన్నులు తగ్గిస్తాం.

## భవన నిర్మాణరంగాన్ని బ్రష్టు పట్టించారు!

జగన్ హాఫ్ నాలెడ్జ్‌తో భవన నిర్మాణ రంగాన్ని బ్రష్టు పట్టించాడు. ఇసుకలో జగన్ రోజుకి మూడు కోట్లు సంపాదిస్తున్నాడు.టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మెరుగైన ఇసుక విధానం తీసుకొస్తాం. ఇసుక ధర తగ్గిస్తాం. చిరువ్యాపారస్తులు జీఎస్టీ రిటర్న్ చెల్లింపుల్లో అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఫైన్స్ కట్టలేక ఇబ్బందులు పడుతున్నారు. నిబంధనలు సడలించేలా మా ఎంపిలు కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తారు. జగన్ అనాలోచిత నిర్ణయాల వలన వ్యాపారస్తులు ఇబ్బంది పడుతున్నారు. ప్లాస్టిక్ కవర్ల తయారీచేసే కంపెనీలను నియంత్రించకుండా ప్లాస్టిక్ కవర్లువాడే వ్యాపారస్తులపై ఫైన్లువెయ్యడం దారుణం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వేధింపులకంటే ప్లాస్టిక్ వినియోగం వలన వచ్చే ప్రమాదాలపై అవగాహన పెంచేచర్యలు తీసుకుంటాం.జగన్ వ్యాపారస్తులు వేధిస్తున్నాడు, టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వేధింపులు లేకుండా చేస్తాం.

## ట్రాన్స్ పోర్టు రంగాన్నీ దెబ్బతీశారు!

ట్రాన్స్ పోర్ట్ రంగాన్ని జగన్ దెబ్బతీశాడు. విపరీతంగా పన్నులు పెంచాడు. లారీలు తిప్పలేని పరిస్థితి.కాంపౌండ్ ట్యాక్స్, గ్రీన్ ట్యాక్స్, క్వార్టర్ ట్యాక్స్ అన్ని పెంచేశాడు. జగన్ ట్రాన్స్ పోర్ట్ రంగం పై పెంచిన అన్నిపన్నులు తగ్గిస్తాం. అప్పుచేసి సంక్షేమం చెయ్యడం వలన అన్ని రంగాలపై పన్నులు పెంచాడు జగన్. టిడిపి సంపద సృష్టించి సంక్షేమ కార్యక్రమాలను అందించింది. టిడిపి సైకిల్‌కి అభివృద్ధి, సంక్షేమం రెండు చక్రాలు. నిమ్మలో ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాలకి కావాల్సిన రకాలు ఇక్కడ పెంచే విధంగా రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేస్తాం. కోల్డ్ స్టోరేజ్‌లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసి రైతులకు, వ్యాపారస్తులకు సాయం అందిస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ పెంచిన ప్రాపర్టీ ట్యాక్స్‌తగ్గిస్తాం. ప్రొఫెషనల్ ట్యాక్స్ రద్దుచేస్తాం. ఫీడ్, సీడ్ యాక్ట్ తీసుకొచ్చి జగన్ ఆక్వా రంగాన్ని కోలుకోలేని దెబ్బతీశాడు. టిడిపి అధికారంలోకి వచ్చినవెంటనే ఆక్వా రంగాన్ని ఆదుకోవడానికి గతంలో ఇచ్చినసబ్సిడీలు అన్ని అందిస్తాం.జగన్ స్వర్ణకారులను వేధిస్తుంది. అక్రమ కేసులు పెట్టి నరకం చూపిస్తున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే స్వర్ణకారులకు వేధింపులు లేని విధానం తీసుకొస్తాం.







## ఇంఛార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి మాట్లాడుతూ...

చేనేత కార్మికులు, ఆక్వా రైతులు, రైసు మిల్లర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారు. జగన్ ప్రభుత్వం వ్యాపారులపై విపరీతంగా పన్నులు పెంచి దోచుకుంటుంది.

## లోకేష్ ఎదుట వివిధ వర్గాల సమస్యలు

రైస్ మిల్లర్లు జగన్ పాలనలో అనేక ఇబ్బందులు పడుతున్నారు. సెస్ పెంచారు దానితో ఇబ్బంది పడుతున్నాం. విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచేశారు. పెనాల్టీల పేరుతో వేధిస్తున్నారు. సబ్సిడీలు ఇవ్వడం లేదు. జగన్ పాలనలో భవన నిర్మాణ రంగం తీవ్ర సంక్షోభంలో ఉంది. చిరు వ్యాపారస్తులు జీఎస్టీ రిటర్న్ వెయ్యడంలో ఆలస్యం అయితే ఫైన్ల పేరుతో వేధిస్తున్నారు.

ప్లాస్టిక్ కవర్లు తయారు చేసే కంపెనీలను నియంత్రించకుండా కవర్లు కస్టమర్లకు ఇచ్చే వ్యాపారస్తులను జగన్ ప్రభుత్వం వేధిస్తుంది. ఫైన్లు విపరీతంగా వేస్తున్నారు. ట్రాన్స్ పోర్ట్ రంగాన్ని జగన్ కోలుకోలేని దెబ్బతీశాడు. లారీలు తిప్పలేని పరిస్థితి వచ్చింది. ప్రొఫెషనల్ ట్యాక్స్ పేరుతో జగన్ ప్రభుత్వం వ్యాపారస్తుల్ని వేధిస్తుంది. నిమ్మ రైతులు, వ్యాపారస్తులు అనేక ఇబ్బందులు పడుతు న్నాం. బంగారం వ్యాపారస్తులను జగన్ ప్రభుత్వం వేధిస్తుంది. కేసులు పెట్టి నరకం చూపిస్తున్నారు.





మార్పు కోసం యువగళం

చైతన్యరథం

# రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబే!



- జగన్ చేసే ఇష్టారీతి అప్పులతో ప్రజలపై భారం
- రాష్ట్రం ఎటుపోతుందోనన్న ఆందోళన ప్రజల్లో ఉంది
- కడప, నెల్లూరు జిల్లాల్లో మెజార్టీ సీట్లు గెలవబోతున్నాం
- తీసుకున్న నిర్ణయాల్లో తప్పులుంటే సరిదిద్దుకుంటా
- టీడీపీ వచ్చాక జర్నలిస్టులపై దాడులు అరికడతాం
- విలేకరులతో చిట్‌చాట్‌లో యువనేత నారా లోకేష్

కోవూరు/సాలుచింతల: రాష్ట్రానికి చంద్రబాబే బ్రాండ్ అంబాసిడర్ అని, టిడిపి అధికారంలోకి వచ్చాక పెద్దఎత్తున పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పించి తీరుతారని యువనేత నారా లోకేష్ స్పష్టం చేశారు. ఎస్ పిఎస్ ఆర్ నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం సాలు చింతలలో మీడియా ప్రతినిధులతో నిర్వహించిన ఇష్టాగోష్టిలో లోకేష్ తమ మనోభావాలను వెల్లడించారు. జగన్ చేసే ఇష్టారీతి అప్పులతో ప్రజలపై భారం పడుతోంది. రాష్ట్రం నెంబర్ 1గా ఉండాలన్నది చంద్రబాబు లక్ష్యం. అందులో మీడియా భాగస్వామ్యం కావాలి. టీడీపీ అధికారంలోకి వచ్చాక జర్నలిస్టులకు వేధింపులు లేకుండా చేసే బాధ్యత నాది. న్యాయవాదులు కూడా రక్షన చట్టం అడుగుతున్నారు. జగన్ లా నేను భయపడను. అన్నింటికీ సమాధానం చెప్తా. టీడీపీ హయాంలో 40వేల పరిశ్రమలతో 6లక్షల ఉద్యోగాలు ఇచ్చామని అసెంబ్లీలో గౌతంరెడ్డి అన్నారు. గతంలో ఉద్యోగాలకు రాష్ట్రంలో చంద్రబాబు విత్తనంవేశారు. కియా తెచ్చి 25 వేల ఉద్యోగాలు కల్పించారు.

**జగన్ పాలనలో మీడియా ప్రతినిధులూ బాధితులే!**

ఈ ప్రభుత్వం చేతిలో మీడియా ప్రతినిధులు కూడా బాధితులే. నాకు చీటింగ్ చేయడం తెలీదు.. అక్రమాస్తుల కేసులులేవు. టీడీపీ ప్రభుత్వంలో మీరు చేసిన పోరాటం ఇప్పుడు చేయడం లేదు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం గతంలో కమిటీ వేశాం.. కుదరలేదు.. ఈసారి ఇస్తాం. జర్నలిజం కష్టమైన వృత్తి. తమిళనాడులో మీడియావారికి పెన్షన్ అంశం నా దృష్టిలో ఉంది. ఇటీవల కాలంలో సోషల్ మీడియా కూడా పవర్‌ఫుల్‌గా మారింది. జర్నలిస్టులకు సంక్షేమ నిధి, రిటైర్‌మెంట్ తర్వాత బెనిఫిట్స్, ప్రత్యేక చట్టం గురించిపార్టీ పెద్దలతో మాట్లాడి నేను నిర్ణయం ప్రకటిస్తాం. సమాజాన్ని జగన్ గీత గీసి విడదీశారు. ఇది మీడియాకూ అంటుకుంది. మీడియాను విడదీసింది జగనే. ఇదిచాలా దూరం వెళ్లింది. మా కార్యకర్తల్లోనూ ఆవేదన ఉంది. మా తల్లిని అవమానించలేదు.. రాజకీయం కోసం మాట్లాడుతున్నానని వైసీపీ ఎమ్మెల్సీ పోతుల సునీత అన్నారు. 2012 నుండి నన్ను, బ్రాహ్మణిని ట్రోల్ చేస్తున్నారు. వ్యక్తిగతంగా వెళ్తే భయపడతారనేది వైసీపీ విధానం. మీడియాపై దాడి జరిగితే టీడీపీ అండగా ఉంటుంది. మా ప్రభుత్వం వచ్చాక జర్నలిస్టులపై దొంగ కేసులు ఉండవు. మీడియా మిత్రుల గొంతు నొక్కే జీవోలు వస్తే మీ సంఘాలు ఎందుకు స్పందించడం లేదు.? జర్నలిస్టులపై దాడులు జరగకుండా చర్యలు తీసుకుంటాం.

**కడప, నెల్లూరులో మెజారిటీ సీట్లు సాధిస్తాం!**

నెల్లూరు, కడప జిల్లాల్లో 10కి 10 సీట్లు వైసీపీకి ఇచ్చారు. నెల్లూరు జిల్లాలో టీడీపీకి మంచి ఆదరణ ఉంది. నిన్న 8 కి.మీ 7 గంటలకు పైగా పట్టింది. మహిళలు పెద్దఎత్తున బయటకు వచ్చి సమస్యలు చెప్పుకుంటున్నారు. రాష్ట్రం ఎటుపోతుందోనన్న ప్రజల్లో ఆందోళన ఉంది. నెల్లూరు,కడప జిల్లాలో మెజారిటీ సీట్లు సాధిస్తాం. గతంలో ఇచ్చిన సంక్షేమ పథకాలు పున:ప్రారంభిస్తాం. టీడీపీ కార్యకర్తలపై, కార్యాలయాలు, బీసీ, దళితులపై దాడులు చేస్తే మాపై కాదు కదా.. అని అందరూ అనుకున్నారు. నన్నూ వ్యక్తిగతంగా దూషించారు. జాఫర్, విజయ్ పాత్రుడు ఫ్యామిలీని బయటకు లాగారు. అది రేపు మీ ఇంటికి కూడా వస్తుంది. జగన్ అసెంబ్లీ ప్రతిష్ట మా దిగజార్చారు. కొన్ని ఛానల్స్ వైసీపీ ప్రోత్సాహంతో లేనిది ఉన్నట్లు చూపిస్తూ..వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తున్నాయి. తప్పులు చూపిస్తే సరిదిద్దుకోవడానికి సిద్ధంగా ఉన్నా. నలుగురు వేరు వేరు కులస్తులు కూర్చుని మాట్లాడుకునే పరిస్థితి ఈరోజు ఉందా.? ఇదంతా ఐప్యాక్ తెచ్చిందే.రామ్‌గోపాల్ వర్మ కూడా ఇక్కడ కులాల ప్రస్తావన తెస్తున్నారు. అదే తెలంగాణలో మాట్లాడితే తంతారు. పూతలపట్టులో జర్నలిస్టులకు అవకాశం ఇచ్చాం.

**జగన్ చేసే అప్పుల భారమంతా ప్రజలపైనే!**

జగన్ చేసే అప్పులు ప్రజలపై భారం మోపుతోంది. అగ్రరాజ్యాల్లోనూ సంక్షేమ పథకాలు ఉన్నాయి. ఎకానమీని ముందుకు తీసుకెళ్లాలి. చంద్రబాబే రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్. రెవెన్యూ రాబడిలోనూ రాష్ట్రం వెనకబడింది. చంద్రబాబు ఉన్నప్పుడు ఉన్న గ్రోత్ రేట్ ఇప్పుడు లేదు. వ్యవసాయం వెనకబడింది. ఇచ్చిన హామీలు తప్పకుండా టీడీపీ నిలబెట్టుకుంది. 20లక్షల ఉద్యోగాలు సంక్షేమం కాదు.. అదొక ఎకానమీ యాక్టివిటీ. కేజీ టు పీజీ కరికులమ్ మార్చేస్తాం. ధరలు పెరగడంవల్ల పెట్టుబడి పెరుగుతోంది. చేపలు,రొయ్యలు సాగులో ఇన్‌పుట్ సబ్సిడీ తగ్గింది..పెట్టుబడి పెరిగింది. గతంలో ఆక్వా రైతులకు విద్యుత్ తక్కువధరకే అందించాం. రీసెర్చ్ సెంటర్లు ఏర్పాటు చేయాలి. ఆక్వా ఏపీకి అవసరం. పక్కరాష్ట్రాల్లో వరి సాగుచేస్తున్నారు. మనమూ వరినే సాగుచేస్తే కుదరదు. గతంలో ఇచ్చిన సబ్సిడీలు మళ్లీ ఇచ్చే బాధ్యత టీడీపీ తీసుకుంటుంది.

**ప్రజలపై జగన్ విద్యుత్ ఛార్జీల భారం**

విద్యుత్ రంగాన్ని చంద్రబాబు అర్థం చేసుకుని సోలార్ రంగాన్ని ప్రోత్సహించారు. మిగులు విద్యుత్‌లో ఏపీ అగ్రస్థానంలో ఉండాలన్నది చంద్రబాబు ఆలోచన. వైసీపీ వచ్చాక 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారు. పీపీఏలు జగన్ వచ్చాక రద్దు చేశారు. డిమాండ్ పెరిగేకొద్దీ.. అధిక ధరకు కొంటున్నారు. ఆ భారం ప్రజలపై పడుతోంది. స్మార్ట్ మీటర్ల కొనుగోలులోనూ అవినీతికి పాల్పడుతున్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు రావాలంటే విద్యుత్ ఛార్జీలు తక్కువ ఉండాలి.. గతంలో మేము తక్కువకే అందించాం.. కానీ ఇప్పుడు మన రాష్ట్రంలోనే అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నారు.

**అభివృద్ధిపై చర్చకు నేను రెడీ!**

లక్ష కోట్లు ఉన్న వ్యక్తికి పేదల బాధలు తెలియవు. విభజన అనంతరం పాలించడానికి రూములు కూడా లేవు. రైతులను ఒప్పించి 32 వేల ఎకరాలు రాజధానికి సేకరించాం.. అందులో ఇన్‌సైడర్ ట్రేడింగ్ అంటూ నాలుగేళ్లుగా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అభివృద్ధిపై చర్చకు నేను రెడీ..ఏం అభివృద్ధి చేశారోచెప్పాలి. మాజీమంత్రి అనిల్ అవినీతికి సంబంధించిన డాక్యుమెంట్లు కూడా బయటపెడతాం. జగన్ కూడా ఊరూరా హామీలిచ్చారు..అవికూడా విడుదల చేస్తాం. అనిల్‌కు నెల్లూరు సిటీ టికెట్ ఉందా..లేదా.? జగన్ చెప్పారా.? నెల్లూరు ప్రజలు అనిల్‌ను ఓడిస్తారు. అనిల్ మొదట టికెట్ తెచ్చుకోవాలి.కార్పొరేట్ సీట్లు కూడా అనిల్ అమ్ముకున్నాడు. వివేకాను మేము హత్య చేయించలేదని గతంలో వెంకన్నపై ప్రమాణం చేశా..అనిల్ కూడా తాను అవినీతికి పాల్పడలేదని చేయాలి. ఏపీలో మొదటి సారిగా కుప్పంలో 2ఎకరాలు భూమికొన్నాం. మేము అవినీతి చేసుండుంటే బయట మేము బయట తిరగగలిగే వాళ్లమా? మా ఆస్తులు ఎంతున్నాయో ప్రకటిస్తున్నాం.. జగన్‌తో నన్ను పోల్చవద్దు. నేను తీసుకున్న నిర్ణయాల్లో తప్పులుంటే సరిదిద్దుకోవడానికి సిద్ధంగా ఉన్నా.

# అనిల్ అక్రమాస్తుల డాక్యుమెంట్లు విడుదలచేసిన లోకేష్

కోవూరు నియోజకవర్గం సాలుచింతల క్యాంప్ సైట్‌లో యువనేత నారా లోకేష్ మీడియాతో నిర్వహించిన చిట్ చాట్ కార్యక్రమంలో మాజీ మంత్రి అనిల్ భూఅక్రమాలు, బినామీల పేరుతో చేసిన భూదందాలకు సంభంధించిన ఆధారాలు విడుదల చేశారు.

దొంతాలి వద్ద బినామీలు చిరంజీవి, అజంతా పేరు మీద 50 ఎకరాలు. విలువ రూ.10 కోట్లు. నాయుడుపేటలో 58ఎకరాలు బినామీ పేర్ల తో. విలువ రూ.100 కోట్లు. ఇనుమడుగు సెంటర్ లో బినామీలు రాకేష్, డాక్టర్ అశ్విన్ పేరుతో 400 అంకణాలు. విలువ రూ.10 కోట్లు. ఇస్కాన్ సిటీలో బినామీల పేర్లతో 87 ఎకరాలు. విలువ రూ. 33 కోట్లు. అల్లీపురం లో 4వ డివిజన్ కార్పొరేటర్, డాక్టర్ అశ్విన్ (అనిల్ తమ్ముడు) పేరుతో 42 ఎకరాలు. విలువ రూ.105 కోట్లు. ఇందులో 7 ఎకరాలు ఇరిగేషన్ భూమి. సాదరపాళెం లో 4వ డివిజన్ కార్పొరేటర్, డాక్టర్ అశ్విన్ (అనిల్ తమ్ముడు) పేరుతో 12 ఎకరాలు. విలువ రూ.48 కోట్లు. ఒక పెద్ద కాంట్రాక్టర్ నుండి దశల వారీగా అనిల్ బినామీ చిరంజీవికి కోట్ల రూపాయలు వచ్చాయి. బృందావనంలో శెట్టి సురేష్ అనే బినామీ పేరుతో 4ఎకరాలు. విలువ 25కోట్లు. దామరమడుగులో బావమరిది పేరుతో 5ఎకరాలు. విలువ 4 కోట్లు. గూడూరు- చెన్నూరు మధ్యలో 120 ఎకరాలు లేపేసాడు. 40 ఎకరాల్లో లే అవుట్ వేసారు. వీటితోపాటు నెల్లూరు జిల్లాలో పాదయాత్ర సందర్భంగా జగన్ నియోజకవర్గాల్లో ఇచ్చిన హామీలతో రూపొందించిన పుస్తకాన్ని కూడా లోకేష్ విడుదల చేశారు.

# కోవూరు ప్రజల సాగు, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం



కోవూరుకు చెందిన రైతులు యువనేత నారా లోకేష్‌ను కలిసి వినతి పత్రం అందించారు. మేము సాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. సాగునీటి నీటి సమస్యకు పరిష్కారానికి లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటుచేయాలి. పెన్నానది నుంచి గొలుసు కట్టు చెరువులకు నీరు సరిగా అందక తాగు, సాగు నీటికి ఇబ్బందిగా ఉంది. ప్రస్తుత ప్రభుత్వానికి ఎన్ని అర్జీలు పెట్టినా లాభం లేకుండా పోయింది. మీరు అధికారంలోకి మా సమస్య పరిష్కరించాలి.

నారా లోకేష్ మాట్లాడుతూ...

రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఇరిగేషన్ వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. టిడిపి ప్రభుత్వ హయాంలో సాగునీటి ప్రాజెక్టులు, వనరులపై రూ.68,294 కోట్లు ఖర్చు చేస్తే, జగన్ వచ్చాక అందులో నాలుగోవంతు కూడా ఖర్చుచేయలేదు. టిడిపి అధికారంలోకి రాగానే లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటుచేసి కోవూరు ప్రజల సాగు, తాగునీటి సమస్యకు శాశ్వతపరిష్కారం చూపుతాం. రాష్ట్రంలో రైతాంగ సంక్షేమానికి తెలుగుదేశంపార్టీ కట్టుబడి ఉంది.

## లోకేష్‌ను కలిసిన మీ-సేవ ఉద్యోగులు

కోవూరు నియోజకవర్గం మండబయలు గ్రామంలో మీ-సేవ సిబ్బంది యువనేత లోకేష్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు.ప్రజలకు మెరుగైన సేవలందించాలన్న ఉద్దేశంతో 2003లో చంద్రబాబునాయుడు మీ-సేవ వ్యవస్థను ప్రారంభించారు.గత 19 సంవత్సరాలుగా 139రకాల సేవలను మీ-సేవ కేంద్రాలద్వారా ప్రజలకు అందిస్తున్నాము.ప్రస్తుతం మాకు రూ.8వేలు మాత్రమే వేతనంగా ఇస్తున్నారు, ఉద్యోగ భద్రత లేదు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2020 మార్చి నుంచి రామ్ ఇన్ఫోటెక్ వారు మాకు ఇవ్వాల్సిన జీతాలు, పిఎఫ్, ఈఎస్ఐ చెల్లించడం లేదు.సచివాలయ వ్యవస్థ రాకతో మీ-సేవలు కూడా నిలచిపోయాయి. దీర్ఘకాలంగా జీతాలేక, వేరే ఉద్యోగాలు చేయలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము.మీరు అధికారంలోకి వచ్చాక మాకు న్యాయం చేయాలి.

నారా లోకేష్ మాట్లాడుతూ...

ప్రజలకు మెరుగైన పౌరసేవలను అందించాలన్న ఉద్దేశంతో చంద్రబాబునాయుడు మీ-సేవ వ్యవస్థను ఏర్పాటుచేశారు.దీర్ఘకాలంగా సేవలందిస్తున్న ఈ వ్యవస్థను జగన్ అధికారంలోకి వచ్చాక నిర్వీర్యం చేశారు.వేలాదిమంది మీ-సేవ కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది జీవితాలను అగమ్యగోచరంగా మార్చారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మీ-సేవ వ్యవస్థను మరింత సమర్థవంతంగా వినియోగించుకుని ప్రజలకు మెరుగైన సేవలందిస్తాం. మీ-సేవ ఉద్యోగులకు న్యాయబద్ధంగా రావాల్సిన బకాయిలను అందజేసి,వారికి ఉద్యోగ భద్రత కల్పిస్తాం.

## యానాది సామాజికవర్గీయులు

కోవూరు నియోజకవర్గం గుమ్మలదిబ్బ ఎస్టీ కాలనీలో యానాది సామాజికవర్గీయులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు రుణాలు ఇచ్చింది..కానీ ఈ ప్రభుత్వం వచ్చాక ఎటువంటి రుణాలు ఇవ్వడం లేదు.గత ప్రభుత్వం ఎస్టీ సబ్ ప్లాన్ కింద రుణాలు, ప్రత్యేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసేది. ఈ ప్రభుత్వంలో ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించడం లేదు.యానాదుల అభివృద్ధికి గతంలో ఇన్నోవా కార్లు, ట్రాక్టర్లు, పంపుసెట్లు వంటివి అందాయి..ఈ ప్రభుత్వం వచ్చాక వాటిని మాకు ఇవ్వడం లేదు. గతంలో ఉచిత విద్యుత్ మాకు అందేది..ఎరువులు కూడా అందేవి. విద్యుత్ ఛార్జీలు పెంచడంతో ప్రస్తుతం బిల్లు కట్టలేని పరిస్థితుల్లో ఉన్నాం. ఇటీవల కాలం నుండి యానాదులపై కారణం లేకుండా దాడులు చేస్తున్నా పోలీసులు పట్టించుకోవడం లేదు. ఎస్టీ విద్యార్థులకు స్కాలర్ షిప్ లు అందేవి..కానీ ఇప్పుడు లేవు.మీరు అధికారంలోకి వచ్చాక మాకు న్యాయం చేయండి

నారా లోకేష్ మాట్లాడుతూ...

జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఎస్టీ కార్పొరేషన్‌ను పూర్తిగా నిర్వీర్యంచేశారు. అధికారంలోకి వచ్చాక రూ.5,355 కోట్ల ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను దారిమళ్లించిన గిరిజన ద్రోహి జగన్‌రెడ్డి.కాసుల్లేని కార్పొరేషన్ ఏర్పాటుచేసి, యానాదులను మోసగిస్తున్నారు.టీడీపీ హయాంలో ఎస్టీ కార్పొరేషన్ ద్వారా 50శాతం సబ్సిడీతో స్వయం ఉపాధిరుణాలు అందించాం. జగన్ సీఎం అయ్యాక 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిసామాన్యుల నడ్డివిరిచారు.ఎస్టీ యువత ఉన్నత చదువులు చదవకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్ రద్దుచేశాడు.మేము వచ్చాక పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలుచేస్తాం. ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో యానాదికాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించి,వారి అభివృద్ధికి కృషిచేస్తాం.

## పాటూరు చేనేత కార్మికులు

కోవూరు నియోజకవర్గం, పాటూరు చేనేత కార్మికులు నారా లోకేష్‌ను కలిసి సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. మీరు అధికారంలోకి వచ్చాక చేనేతను ఉపాధిరంగంగా చూడాలి.చేనేతలు నేసిన వస్త్రాలకు మార్కెటింగ్ సౌకర్యం లేదు.అన్ని ముడి సరుకులపై 42శాతం జీఎస్టీని ఈ ప్రభుత్వం వసూలు చేస్తోంది. చేనేతపై ఆధారపడిని 8 ఉపవృత్తుల వారికి ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు అందడం లేదు.ఈ ప్రభుత్వం ఆదునిక డిజైన్లు తయారు చేయడానికి అవరసరమైన మిషనరీలు ఇవ్వడం లేదు.నెల్లూరు జిల్లాలో తయారు చేసిన వస్త్రాలను చేనేత బజారు ఏర్పాటు చేయాలి.చేనేత కార్మికులు మగ్గాలు ఏర్పాటు చేసుకునేందుకు వర్క్ షెడ్స్ ఏర్పాటు చేయాలి.చేనేతలకు సంబంధించిన 11 రకాల రిజర్వేషన్లు అమలు చేయాలి. 1979లో నెల్లూరు సిటీ గాంధీ నగర్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో కాటన్, డైయింగ్ కోసం హీట్ ప్లాంట్‌కు 7.10 ఎకరాల స్థలం కేటాయించారు. కానీ కొన్ని కారణాలవల్ల ప్లాంట్ పనులు నిలిచిపోయాయి. అఫైలు తిరుపతిలో అప్కో కార్యాలయంలో ఉంది.చేనేతలకు తమిళనాడు తరహాలో రూ.వెయ్యి కోట్ల బడ్జెట్ కేటాయించాలి.చేనేత కార్మికులకు ప్రభుత్వ హామీతో వడ్డీ లేని రుణాలు ఇవ్వాలి.

నారా లోకేష్ మాట్లాడుతూ...

జగన్ అసమర్థ పాలనతో చేనేత రంగం సంక్షోభంలో కూరుకుపోయింది.గత నాలుగేళ్లలో 60మంది చేనేతలు ఆత్మహత్యలు చేసుకున్నారు. కనీసం ఒక్కరికి కూడా పరిహారం అందించ లేదు.టీడీపీ హయాంలో రూ.110కోట్ల రుణాలను మాఫీచేశాం. టిడిపి అధికారంలోకి వచ్చాక చేనేతకార్మికల కోసం కామన్ వర్క్‌షెడ్లు ఏర్పాటుచేస్తాం.కేంద్రంతో మాట్లాడి జీఎస్టీ రద్దుచేయిస్తాం.. లేకుంటే రాష్ట్ర ప్రభుత్వమే భరించేలా చేస్తాం.అధికారంలోకి రాగానే చేనేతలకు 200యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తాం. గతంలో మాదిరిగా యార్న్, పట్టు సబ్సిడీలను అధికారంలోకి వచ్చాక మళ్లీ అందిస్తాం.చేనేత కార్మికులకు చంద్రన్న బీమా, ఆరోగ్య బీమా సౌకర్యాలను కల్పిస్తాం.చేనేత పనివారలకు ఎటువంటి పూచీకత్తు లేకుండా సబ్సిడీ రుణాలను అందజేస్తాం.

## దామరమడుగు రైతులు

కోవూరు నియోజకవర్గం దామరమడుగుకు చెందిన రైతులు నారా లోకేష్‌ను కలిసి సమస్యలు చెప్పుకున్నారు. రైతు భరోసా కేంద్రాలను ఈ ప్రభుత్వం దందా కేంద్రాలుగా మార్చింది.మోటార్లకు మీటర్లు పెట్టి ఈ ప్రభుత్వం రైతులపై భారం మోపాలని చూస్తోంది. పంటలకు గిట్టుబాటు ధర ఉండటం లేదు.కోవూరు కాలువ తవ్వించకపోవడంవల్ల వర్షం వచ్చినప్పుడు నీళ్లు పోక గ్రామంలోకి వస్తున్నాయి. దీనిని అధికారంలోకి రాగానే పూర్తి చేయాలి.

నారా లోకేష్ మాట్లాడుతూ...

ముఖ్యమంత్రి జగన్ వ్యవసాయ మోటార్లకు మీటర్లుపెట్టి రైతాంగం మెడకు ఉరితాడు బిగించాలని చూస్తున్నాడు.రైతు భరోసాకేంద్రాల వల్ల రైతాంగానికి ఎటువంటి ఉపయోగం లేదు.పాదయాత్ర సమయంలో రైతుల గిట్టుబాటు ధరకు రూ.3,500 కోట్ల ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటుచేస్తానన్న సిఎం... అధికారంలోకి వచ్చాక పత్తా లేకుండా పోయారు.టీడీపీ అధికారంలోకి వచ్చాక కోవూరు పంట కాల్వను పూర్తి చేస్తాం.గత ప్రభుత్వంలో రైతులకు అందించిన సబ్సిడీ ఎరువులు, విత్తనాలు, డ్రిప్ వంటి వన్నీ అధికారంలోకి రాగానే పునరుద్ధరిస్తాం.

























# నాలుగేళ్లుగా రైతులకు అడుగడుగనా అన్యాయమే

★ పంటల బీమా పరిహారం ముసుగులో రైతుల సొమ్మును వైసీపీవాళ్లే దిగమింగుతున్నారు ★ ఎకరా వరికి 32 రూపాయల పరిహారమివ్వడం రైతుల్ని అవమానించడం కాదా జగన్‌రెడ్డీ? ★ పంటల బీమా సొమ్ము పంపిణీలో కూడా రైతులపై చిన్నచూపే ★ కడప, కర్నూలు జిల్లాలకు ఎక్కువ పరిహారం, మిగతా జిల్లాలకు అన్యాయంపై ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి ★ టీడీపీ నేత, మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

అమరావతి (చైతన్యరథం): రైతులు, వ్యవసాయమంటే ముఖ్యమంత్రికి ఎందుకంత ద్వేషమని టీడీపీ సీనియర్ నేత, మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రశ్నించారు. పంటలబీమా సాయం అందించకుండా రైతుల్ని వేధించడం, రైతుభరోసా కేంద్రాల్లో అంతా బాగుందని నమ్మించే ప్రయత్నం చేయడం జగన్‌రెడ్డికే చెల్లిందని ఆయన విమర్శించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో అసలు వ్యవసాయశాఖ ఉందా అన్న అనుమానం కలుగుతోందన్నారు. తొమ్మిది సార్లు 50లక్షల ఎకరాల్లో పంటనష్టం జరిగితే, దాన్ని అంచనా వేసే విషయంలో గానీ, రైతులకు పరిహారం అందించే విషయంలో గానీ ప్రభుత్వపరంగా ఎప్పుడైనా న్యాయం జరిగిందా అని ప్రశ్నించారు. ప్రకృతి విపత్తులవల్ల జరిగిన పంటనష్టం అంచనాల్ని ఎప్పుడైనా వ్యవసాయశాఖ ప్రభుత్వానికి సమర్పించిందా? అలాంటివేమీ చేయకపోగా, రైతుల కడుపుకొట్టేలా వ్యవహరిస్తారా అని నిలదీశారు.



## రైతుల పొట్టకొడుతున్న ఏకైక ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారు

స్వాంతంత్ర్యం వచ్చాక భారతదేశంలో ఏ ప్రభుత్వంలో జరగనంత నష్టం, అన్యాయం జగన్ ప్రభుత్వంలో రైతులకు జరిగిందని ఆలపాటి అన్నారు. ఈక్రాప్ ద్వారా రాష్ట్రంలో ఎంతభూమి సాగులో ఉందని ప్రభుత్వం రిజిస్టర్ చేసింది? ఎన్ని ఎకరాల్లో ఏఏ పంటలు సాగవుతున్నాయని నమోదుచేసింది? ఎన్ని హెకార్లు ఈ క్రాప్ లో నమోదైతే, ఎన్ని ఎకరాలను జగన్‌రెడ్డి, ఆయన ప్రభుత్వం పంటల బీమాకింద నమోదు చేసింది? వాతావరణ ఆధారిత పంటల బీమా, దిగుబడి ఆధారిత పంటల బీమా అంటూ గందరగోళం సృష్టించి, రైతులకు ఇవ్వాల్సిన పరిహారాన్ని జగన్‌రెడ్డి ఎగ్గొడుతున్నారు. పంటల బీమా సాయం రైతులకు అందించడం కోసం ప్రతిపక్ష నేతగా చంద్రబాబునాయుడు స్వయంగా అసెంబ్లీలో నేలపై కూర్చొని, ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేశారు. ఆయన అలా చేస్తే, రాత్రికి రాత్రి ప్రభుత్వం తరుపున చెల్లించాల్సిన పంటల బీమా సొమ్మును చెల్లించారు. రైతులకు న్యాయం చేయాలని ప్రతిపక్షనేత స్పందించేవరకు ప్రభుత్వంలో, ముఖ్యమంత్రిలో చలనం లేకపోవడం నిజంగా రైతుల దౌర్భాగ్యమేనని ఆలపాటి విమర్శించారు. 2021-22లో పంటలు నష్టపోయిన పత్తి రైతులకు దిగుబడి ఆధారిత పంటల బీమాకింద రూ.189.86 కోట్లువస్తే, దానిలో రూ.120 కోట్లు కడప జిల్లా రైతులకే పంచారు. రాష్ట్రంలో మిగతా జిల్లాల్లో రైతులు ఎక్కడా పత్తిసాగు చేయలేదా..లేక పత్తిపైరు దెబ్బతినలేదా? కడప జిల్లాలోని కొండాపురం మండలం ఏటూరు రైతుభరోసా కేంద్రానికే రూ.62.59లక్షలు పంపిణీ చేయడంలోని ఆంతర్యం ఏమిటి? అదేవిధంగా వాతావరణ ఆధారిత బీమా కింద విడుదల చేసిన రూ.148.55 కోట్ల పంట నష్టపరిహారం సొమ్ములో, రూ.103 కోట్లు కర్నూలు జిల్లాకే ఎందుకు పంపిణీ చేశారు. రాష్ట్రంలోని మిగతా జిల్లాల్లో ఎక్కడా దిగుబడి ఆధారిత, వాతావరణ ఆధారిత పంటల బీమా సాయం అందుకోవడానికి రైతులు లేరా? దీనిపై ముఖ్యమంత్రి ఏం సమాధానం చెబుతారని ఆలపాటి ప్రశ్నించారు.

## ఎకరా వరికి 32 రూపాయల పరిహారమా?

ఎన్నికలకు ముందు రైతుని రాజుని చేస్తానని, రైతుభరోసా కేంద్రాలతో వ్యవసాయాన్ని పండగలా మారుస్తానని గొప్పలు చెప్పిన జగన్‌రెడ్డి, నాలుగేళ్ల పాలనలో కేంద్రప్రభుత్వ మిచ్చే రైతుభరోసా సొమ్ము పంపిణీకి బటన్ నొక్కడానికే పరిమితమయ్యారని ఆలపాటి విమర్శించారు. గతంలో పంటలబీమా కింద చంద్రబాబు ప్రభుత్వం రైతులకు రూ.4,700 కోట్లు చెల్లించింది. జగన్‌రెడ్డి ప్రభుత్వంలో తొమ్మిది సార్లు రైతులు పంటలు నష్టపోయినా, 50 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నా, రైతులకు అందిన సాయం అరకొరే. ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం, పసుపుగల్లు గ్రామంలో భానుముక్కల లక్ష్మిరెడ్డి అనే రైతు ఎకరా 15 సెంట్లలో వరి సాగుచేసి నష్టపోయారు. ఆ రైతుకి జగన్ ప్రభుత్వమిచ్చిన పంట నష్టపరిహారం కేవలమంటే కేవలం ... రూ.36.50 పైసలు. అదే గ్రామానికి చెందిన పిచ్చయ్య అనే రైతుకి రెండు ఎకరాలకు రూ.64లు పరిహారం ఇచ్చారు. జగన్ ప్రభుత్వం ఎకరా వరిపైరుకి ఇచ్చిన పరిహారంతో కేజీ బియ్యం కూడా రావడం లేదు. ఈ విషయం జగన్‌రెడ్డికి తెలియదా? రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ జగన్ ప్రభుత్వం అరకొరగానే పంటలబీమా పరిహారం అందించింది. తొమ్మిది జిల్లాల్లో రూ.కోటిలోపు మాత్రమే చెల్లించింది. కడప, కర్నూలు జిల్లాలకు మాత్రమే ముఖ్యమంత్రి పంటలబీమా సాయం అందించి, మిగతా జిల్లాల రైతాంగాన్ని చిన్నచూపు చూడటం ఎంతవరకు సబబని ప్రశ్నించారు.

## పంటలబీమా పరిహారం సొమ్మును దిగమింగుతున్నది ఎవరో ముఖ్యమంత్రికి తెలియదా?

క్షేత్రస్థాయిలో రైతులు సాగుచేస్తున్న పంటలు వేరు.. ఈ-క్రాప్ వివరాల్లో అధికారులు చూపుతున్న పంటలు వేరు. రెవెన్యూ, వ్యవసాయ అధికారులతో సంబంధం లేకుండా ఎవరు ఈ క్రాప్ వివరాలు నమోదు చేస్తున్నారు? రాష్ట్రంలో లేని రైతులపేర్లు ఈ క్రాప్ లో నమోదుచేస్తూ, న్యాయంగా రైతులకు దక్కాల్సిన సొమ్మును ఎవరు దిగమింగుతున్నారో ముఖ్యమంత్రికి తెలియదా అని ఆలపాటి ప్రశ్నించారు. జగన్‌రెడ్డి.. అప్పులరెడ్డిగా మిగిలి, నాలుగేళ్లలో 98 శాతం రైతు కుటుంబాల్ని అప్పుల ఊబిలో దించేశారు. ఒక్కో రైతు తలసరి అప్పు రూ.2.45 లక్షలకు చేర్చారు. రోజురోజుకి రైతు పరిస్థితి దిగజారి పోవడానికి జగన్‌రెడ్డి చేతగానితనం, అసమర్థతే కారణం. ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల ధరలు పెరిగిపోయి, రైతాంగం దిక్కుతోచని స్థితిలో ఉంటే, జగన్‌రెడ్డి ఇచ్చే అరకొర సాయం ఏ మూలకు వస్తుంది? గత ప్రభుత్వం రూ.3,700 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ అందిస్తే, నాలుగేళ్లలో జగన్ రెడ్డి రూ.1900 కోట్లతో సరిపెట్టారు. అధికారంలోకి వచ్చింది మొదలు రైతుల్ని నట్టేట ముంచేలా వ్యవహరిస్తున్న జగన్‌రెడ్డి, ఇంకా సిగ్గులేకుండా చంద్రబాబుపై, టీడీపీ ప్రభుత్వంపై నిందలేయడం సిగ్గుచేటు. ఖరీఫ్, రబీ రెండు సీజన్ల పంటల్ని పంటల బీమా కింద నమోదు చేయడంలో జగన్‌రెడ్డి, ఆయన ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆలపాటి ఆరోపించారు.

## జగన్‌రెడ్డి రైతులద్రోహిగా నిలిచిపోతారు

విత్తనం వేసే దగ్గర నుంచి పంట ఉత్పత్తుల్ని అమ్ముకునే వరకు రాష్ట్ర రైతాంగాన్ని జగన్మోహన్‌రెడ్డి మోసగిస్తున్న తీరు మాటల్లో చెప్పలేనిదని ఆలపాటి విమర్శించారు. వాతావరణ ఆధారిత పంటల బీమా పేరుతో రాష్ట్రంలో తొమ్మిది జిల్లాల రైతుల్ని పంటల బీమాసాయం నుంచి జగన్‌రెడ్డి పక్కకు తప్పించారు. ఎందుకు తప్పించారో, ఏ నిబంధనల ప్రకారం తప్పించారో చెప్పరు. కేంద్ర ప్రభుత్వం అందించే ఫసల్ బీమా యోజన కింద కట్టాల్సిన సాయం మొత్తం తానే కడతానని, రైతులు రూపాయి కూడా కట్టాల్సిన పనిలేదని చెప్పిన జగన్ రెడ్డి చివరకు రాష్ట్రవాటాగా కట్టాల్సింది కట్టకుండా రైతుల నోట్లో మట్టికొట్టారు. అన్నంపెట్టే రైతుల్ని కులాలు, మతాలు, రాజకీయపరంగా విభజించిన దుర్మార్గుడు జగన్ రెడ్డి. రైతుని రైతుగానే చూసి, చంద్రబాబు అందరికీ సమన్యాయం చేశారు. రైతు రుణమాఫీ, అన్నదాతా సుఖీభవ కింద అందించే ఆర్థికసాయాన్ని అర్హులైన రైతులందరికీ అందించారు. ప్రస్తుతం పంటలబీమా సాయంపై పత్రికల్లో వస్తున్న కథనాలపై ముఖ్యమంత్రి ఏం సమాధానం చెబుతారు? ప్రభుత్వం విడుదల చేసిన రూ.1117కోట్ల పంటలబీమా సాయంలో ఏ జిల్లాకు ఎంత కేటాయించారు? ఎంతమంది నిజమైన రైతులకు సాయం అందిస్తున్నారో చెప్పాలి. రైతుల పొట్టకొట్టి, రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థానంలో నిలిపిన మోసకారి జగన్‌రెడ్డి చరిత్రహీనుడిగా, రైతుద్రోహిగా మిగిలిపోతారని ఆలపాటి స్పష్టంచేశారు.



సంపాదకీయం

చైతన్యరథం

# మహిళలకు రక్షణ కరువైన పాలన!

ఆంధ్రప్రదేశ్ మహిళలపై అత్యాచారాలకు, అఘాయిత్యాలకు అడ్డాగా మారింది. నాలుగేళ్ళ జగన్‌రెడ్డి పాలనలో మహిళలపై వేధింపులు 52,587, అత్యాచారాలు, 3,372, దాడులు 14,438, గ్యాంగ్ రేఫ్‌లు 39, యాసిడ్ దాడులు 9 జరగడం అంటే రాష్ట్రంలో మహిళల భద్రత నిర్వహణలో ప్రభుత్వ వైఫల్యం కళ్ళకు కడుతుంది.జగన్ పాలనలో దుశ్శాసన సంతతి వికృత రూపం దాల్చి మహిళల జీవితాలు కోడి గట్టి పోవడమే కాదు, గాలిలో దీపాలుగా మారాయి. మహిళల మానాభిమానాలకు రక్షణ లేకుండా పోయింది. జగన్ తోలు మందం ఏలుబడిలో మహిళలు అభద్రతా భావంతో జీవిస్తున్నారు.జగన్ పాలనలో మహిళల పట్ల మానవ మృగాలు మానవత్వం లేకుండా వ్యవహరిస్తున్నఉదంతాలు లెక్కలేనన్ని. శీలహీన సంస్కృతికి పుట్టిన శిశువు వైసీపీ. మహిళలపై అఘాయిత్యాలు జరగని రోజంటూలేదు. మహిళలకు రక్షణ కరువైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అపఖ్యాతి మూటకట్టుకొన్నది. ఈ అకృత్యాలు ఆగేదెన్నడో అర్ధం కావడం లేదు. రెక్కాడితే కాని డొక్కాడని ఈ రోజుల్లో బతుకు తెరువుకోసం బయటికి వస్తున్న మహిళలపై మానవ మృగాలు విరుచుకు పడటం రోజు,రోజుకి పెరిగిపోతుంది. కాలేజీకి వెళ్ళిన ఆడపిల్లలు,ఆఫీసులకు వెళ్ళిన మహిళలు, కూలిపనులను వెళ్ళిన పెద మహిళలు క్షేమంగా ఇంటికి వస్తారన్న నమ్మకం లేదు ప్రస్తుత పాలనలో గుడిలో ,బడి లో,బంధుమిత్రుల ఒడిలో, ప్రభుత్వ ఆసుపత్రుల్లో, రైల్వే స్టేషన్లలో, చివరకు ఇంట్లో కూడా మహిళకు రక్షణ లేకుండా పోయింది. పసి నలుసులు నుంచి ముసలివారి వరకు ఎవరికీ భద్రత లేని భయానక వాతావరణం నెలకొన్నదని చెప్పక తప్పదు. రాష్ట్రంలో ప్రభుత్వం అనేది ఒకటి ఉన్నదా అన్న అనుమానం కూడా కలుగుతుంది పశువాంఛతో తెగపడుతున్న కీచక సంతతి పీచమణిచే పటిష్ట కార్యాచరణ లేదు. మాన మర్యాదలు,కుటుంభ గౌరవాలకు విలువ ఇచ్చేమన సమాజంలో పొంచి వున్న మృగాళ్ల బారి నుండి తమను,తాము కాపాడుకోవడానికి శీలహీన సంస్కృతికి పుట్టిన శిశువు వైసీపీ విష సంస్కృతి నుండి మహిళలు బయట పడాలి. హత్యాచారాలు నిత్యకృత్యంగా మారినా హత్యాచారాలే జరగడం లేదని ఆ మధ్య ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట్లాడటం, అత్యాచారాలు అలా అనుకోకుండా జరుగుతుంటా యని, పిల్లలు పెంపకం లో తల్లుల లోపం వుందని మహిళా హెూం మంత్రి మాటలు యావత్తు మహిళాలోకాన్ని, పౌరసమాజాన్ని నివ్వెర పరిచాయి. మహిళలకు రక్షణ కల్పించాల్సిన తమ భాధ్యతను తల్లుల పెంపకం పై నెట్టి తప్పించుకొంన్నారు. జగన్ పాలన లో మహిళలకు రక్షణ అన్నది ఒక ప్రధాన సమస్యగా మారిపోవడం సిగ్గుచేటు. మహిళల సామాజిక స్థితిగతులను విశ్లేషిస్తే దాదాపు అందరు దళిత వర్గాలకు చెందిన మహిళలే. తన జాతికి చెందిన మహిళలు అన్యాయానికి,అవమానానికి గురి అవుతుంటే సిగ్గుపడవలసిన హెూం మంత్రి కామాంధుల క్రూరత్వానికి బలిఅయి పోయిన వారి నైతికతను మరింత దెబ్బతీసే విధంగా ప్రకటనలు చేశారు. మానభంగ పర్వంలో ఆంధ్రప్రదేశ్ పరుగులు తీస్తుంది. గంజాయి, మద్యం, మత్తు మందులు వీరవిహారం చేస్తున్నాయి. ఉద్యోగాలు లేవు. పనులులేవు, ఉత్పత్తి లేదు యువత పెడదారిపడుతున్నది.ఆ మధ్య హైదారాబాద్‌లో దిశ ఘటన జరిగిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో అలాంటి దారుణాలు జరగనివ్వబోనంటూ అసెంబ్లీలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేసిన హడా వుడి అంతా ఇంతా కాదు.అ సందర్భంగానే దిశ బిల్లు, దిశ పోలీసు స్టేషన్లు, దిశ వాహనాలు, దిశ యాప్‌లు అంటూ చేసిన ఆర్భాటం ప్రచార్భాటం కోసం తప్ప ఆకృత్యాలను అడ్డుకునేందుకు చిత్తశుద్ధితో చేపట్టిన చర్యలు కావని అర్ధం అవుతుంది. ఆ దిశ బిల్లు నేటికీ చట్ట రూపం దాల్చలేదంటే ప్రభుత్వ చిత్తశుద్ధి ఏ పాటిదో అర్థం చేసుకోవచ్చు.దిశా బిల్లు చట్ట రూపం దాల్చకుండానే దిశ చట్టం చేసేసామని, దాని కింద శిక్షలు కూడా పడ్డాయని ఊదర గొట్టి మహిళలను మభ్యపెట్టారు. రాష్ట్రాన్ని క్యాసీనోలు, పబ్‌లు, జూదాలు అర్ధనగ్న ప్రదర్శనలకు వేదికగా మార్చడంతో మహిళా లోకం సిగ్గుతో తలదించుకోవాల్సి వచ్చింది. ఆడబిడ్డలకు రక్షణగా నిలవాల్సిన వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలూ, ముఖ్యమంత్రి నిందితులకు అండగా నిలిచారు. మహిళల రక్షణ పై ప్రభుత్వం దృష్టి పెట్టని కారణంగా ఆంధ్రప్రదేశ్ మహిళలపై అత్యాచారాలకు, అఘాయిత్యాలకు అడ్డాగా గా మారి రాష్ట్రం నేరాంధ్రప్రదేశ్ అయింది.ముఖ్యమంత్రి మాటి, మాటికి నా అక్క,చెల్లెమ్మలు అంటూ బులిపిస్తున్నారు.మరి అక్క,చెల్లెమ్మ ల పై నిత్యం జరుగుతున్న అఘాయిత్యాలకు ఎం సమాధానం చెబుతారు? మహిళలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను, అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పిన హామీలను విస్మరించారు. చివరకు అసెంబ్లీలో చేసిన చట్టాలను కూడా అటకెక్కించారు. తాను మహిళోద్ధరణ కోసమే జన్మించిన ట్లు బిల్డప్ ఇచ్చారు తప్ప మహిళలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు. ప్రభుత్వ, సర్వీసు కాంట్రాక్టుల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ల చట్టం, మహిళల రక్షణకు దిశ చట్టం అతీ గతీ లేవు.మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే 20 రోజుల్లో దోషులను నిర్ధారించి శిక్షలు వేస్తామని అసెంబ్లీలో ఘనంగా చెప్పింది. అయితే దిశ బిల్లును కేంద్రానికి పంపిస్తే తిరుగు టపాలో వెనక్కి వచ్చింది. జగన్ సర్కారు సాధ్యాసాధ్యాలను పరిశీలించకుండా హడావుడిగా పెట్టిన బిల్లు అపహాస్యం పాలైంది. చట్టం అమల్లో లేకపోయినా దిశ పోలీస్ స్టేషన్లు ప్రారంభించి, లేని చట్టం ఉందంటూ దిశ యాప్‌పై విస్తృత ప్రచారం చేసి మహిళలను మభ్య పెట్టారు.నామినేటెడ్ పదవుల్లో 50 శాతం రిజర్వేషన్ల చట్టాన్ని పేరుకు అమలు చేయడం తప్ప వాటి వల్ల మహిళలకు ఒనగూరిందేమీ లేదు.రాష్ట్రంలో ఎక్కడా ఒక్క మహిళకు కూడా ఈ చట్టం ప్రకారం రిజర్వేషన్లు కల్పించిన దాఖలాల్లేవు. విధులు, నిధులు లేని పదవులు కట్టబెట్టి మహిళలను మోసం చేశారు. అసెంబ్లీలో బిల్లులు పెట్టినపుడుమాత్రం అధికార పార్టీ మహిళా ఎమ్మెల్యేలు ఓ రేంజ్‌లో జగన్‌కి భజన చేస్తూ రాష్ట్రంలో మహిళలందరికీ జగన్ అన్నగా నిలిచారని కీర్తించారు. ప్రజల పక్షాన శాంతి యుతంగా ప్రజా ఉద్యమాలు చేస్తున్న ప్రతి పక్షాలను అణచి వేయడంపై చూపించిన పట్టుదల, చివరకి అత్యాచార భాధితులను పరామర్శకు కూడా ప్రతిపక్షం వెళ్లకుండా అడ్డుకొన్న ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం, మహిళలు, దళిత, గిరిజనుల మీద అత్యాచారాలు, హత్యలు, దాడులు అరికట్టడంపై శ్రద్ద పెట్ట లేదు. జగన్ ప్రభుత్వం ప్రజా ఉద్యమాల అణచివేతే పోలీసుల భాధ్యతగా మార్చింది తప్ప. ప్రజలకు, మహిళలకు, దళిత, గిరిజనులకు రక్షణ, శాంతి భద్రతలను కాపాడటంపై పోలీసులకు భాధ్యత అప్పగించలేదు. ఇంటా, బయట మహిళలకు భధ్రత కల్పించడంలో జగన్ ప్రభుత్వం దారుణంగా విఫల మయింది.ఇప్పటికైనా ప్రభుత్వం మహిళల రక్షణ మాటల్లో కాకుండా చేతల్లో చూపాలి. ప్రజల రక్షణకు, ఉపయోంచాల్సిన అధికారాన్ని తిరిగి అధికారం హస్తగతం చేసుకోవడమే ఎజెండాగా సాగుతున్న జగన్ పాలనలో నేర స్వామ్యం గజ్జె కట్టి ఆడుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా మహళల హత్య, అత్యాచార, దాడుల కేసులలో నిందితులను కఠినంగా శిక్షించాల్సిన భాధ్యత ప్రభుత్వంపై వుంది. కావునా ఇటువంటి మహిళా ద్రోహి ప్రభుత్వాన్నిసాగనంపడానికి మహిళా లోకం కదలాలి. శీలహీన సంస్కృతికి పుట్టిన శిశువు వైసీపీ విష సంస్కృతి నుండి మహిళలు బయట పడాలి.



చైతన్యరథం

# జగన్ మూర్ఖత్వమే పోలవరానికి శాపం

**- నాలుగేళ్లలో పోలవరంలో అరంగుళం పనులు కూడా చేయించలేదు**
**- చంద్రబాబు హయాంలో 72 శాతం పూర్తైన ప్రాజెక్ట్‌ని ప్రశ్నార్థకంగా మార్చిన ద్రోహిగా చరిత్రలో నిలిచిపోతారు పోలవరంలో కుంగింది గైడ్ బండ్ కాదు.. రాష్ట్ర పరువు, ప్రతిష్టలు**
**- మాజీమంత్రి దేవినేని -**



**అమరావతి (చైతన్యరథం):** రాష్ట్రానికి వర ప్రదాయిని లాంటి పోలవరం ప్రాజెక్ట్ పనులు ముందుకు కదలకుండా నిలిచి పోవటానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మూర్ఖత్వం, అహంభావమే కారణమని టీడీపీ సీనియర్ నేత, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు విమర్శించారు. రైతాంగానికి సాగు, తాగునీరు అందించి, రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసే బహుళార్థ సాధక ప్రాజెక్ట్, 980 మెగావాట్ల విద్యుత్ అందించే గొప్పప్రాజెక్ట్ అయిన పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం టీడీపీ ప్రభుత్వ హయాంలో పరుగులు పెడితే, జగన్మోహన్‌రెడ్డి నిర్వాకంతో దాని నిర్మాణం కలగానే మిగిలే దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో బుధవారం దేవినేని విలేకరులతో మాట్లాడుతూ... గతంలో ఉమ్మడి రాష్ట్రంలో రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పోలవరం నిర్వాసితులకు అందాల్సిన సాయాన్ని అప్పటి కాంగ్రెస్ దళారులు తినేశారు. చంద్రబాబు 2014లో ముఖ్యమంత్రి అయ్యాక ప్రాజెక్ట్‌ని ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేయాలన్న దృఢ సంకల్పంతో తెలంగాణ పరిధిలోని ఏడు ముంపు మండలాలను ఏపీలో కలపాలని కేంద్రాన్ని కోరి, పట్టుబట్టి సాధించారు. అదే సమయంలో గత ప్రభుత్వాలు ఆ ఏడు గ్రామాల్లోని నిర్వాసితులకు చేసిన అన్యాయాన్ని చక్కదిద్ది, వారి జీవితాల్లో వెలుగులు నింపారు. ప్రాజెక్ట్ పరిధిలోని ఒక్క నిర్వాసిత కుటుంబం కూడా రోడ్డున పడకుండా సకాలంలో పరిహారం అందించి, వారికి అధునాతన హంగులతో ఇళ్లు నిర్మించారు. పరిహారం కింద రూ.1150 కోట్లు వారి బ్యాంక్ ఖాతాల్లో జమయ్యేలా చూశారని దేవినేని తెలిపారు.

## విద్యుత్ ప్రాజెక్ట్ కొట్టేయడానికి జగన్‌రెడ్డి బేరసారాలు ఆడాడు.

టీడీపీ ప్రభుత్వంలో 1440 మీటర్లు వరకు డయాఫ్రమ్ వాల్ నిర్మాణం జరిగిందని దేవినేని చెప్పారు. గోదావరి గర్భం లోతుల్లోకి రాయి తగిలే వరకు వెళ్లి, రికార్డుస్థాయిలో రూ.450 కోట్లతో జర్మనీకి చెందిన బావర్, ఎల్ అండ్ టీ సంస్థలు డయాఫ్రమ్ వాల్‌ను నిర్మించాయి. జగన్మోహన్ రెడ్డి తొలిసారి పోలవరంపై సమీక్ష చేసినప్పుడు... ఆర్ అండ్ ఆర్ కి సంబంధించి నిర్వాసితులకు ఇళ్ల నిర్మాణం జరుగుతోందని, డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తయిందని, ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ పనులు మొదలెడతామని అధికారులు చెప్పారు. ఆర్ అండ్ ఆర్ పరిహారం ఇచ్చి నిర్వాసితులకు న్యాయం చేస్తే, అప్పర్ కాఫర్ డ్యామ్ లోని ఖాళీలను పూర్తిచేస్తామని, లోయర్ కాఫర్ డ్యామ్ ఎత్తు పెంచుతామని, తరువాత ఈ.సీ.ఆర్.ఎఫ్ డ్యామ్ పనులు జరుగుతాయిని అధికారులు స్పష్టంగా చెప్పారు. ఆనాడు అధికారులు చెప్పిందానికి తలూపిన జగన్‌రెడ్డి, తాడేపల్లి వచ్చి, పనులు చేస్తున్న సంస్థల్ని తొలగిస్తున్నట్లు ప్రకటించారు. ముఖ్యమంత్రి నిర్ణయాన్ని పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ (పీపీఏ) తీవ్రంగా ఖండించిది. కేంద్రానికి లేఖకూడా రాసింది. రివర్స్ టెండరింగ్ చేస్తే పోలవరం నిర్మాణంలో వచ్చే ఇబ్బందులకు గతంలో పనిచేసిన సంస్థలు సమాధానం చెబుతాయా...కొత్తగా వచ్చిన సంస్థలు చెబుతాయా అని కూడా ప్రశ్నించింది. జాతి గర్వపడే జాతీయ ప్రాజెక్ట్ నిర్మాణం నిలిచిపోవడం మంచిది కాదని పీపీఏ నెత్తీనోరు కొట్టుకొని చెప్పింది. కానీ జగన్‌రెడ్డి మూర్ఖత్వంతో తాను అనుకున్నదే చేశారు. జగన్‌రెడ్డి పవర్ ప్రాజెక్ట్‌ని కొట్టేయాలని చూసి, నిర్మాణసంస్థల్ని భయపెట్టి, పనులు ఆగిపోయేలా చేయడం వల్లే ప్రాజెక్ట్ వ్యయం రూ.2వేల కోట్లు పెరిగింది.

## రివర్స్ టెండరింగ్ డ్రామాతో రూ.3,500 కోట్లు ఎక్కువకు పనులు కట్టబెట్టారు

జగన్మోహన్ రెడ్డి ఆడిన రివర్స్ టెండరింగ్ డ్రామాలతో రూ.200కోట్లు ఆదా చేస్తున్నానని చెప్పి, రూ.3,500 కోట్లు ఎక్కువ కోట్ చేసిన సంస్థకు పనులు కట్టబెట్టారని దేవినేని ఆరోపించారు. ఆ సంస్థకు ప్రాజెక్ట్ నిర్మాణంలో ఎలాంటి అనుభవం లేదు. అనుభవం లేని సంస్థ నిర్వాకంతో పోలవరం ప్రాజెక్ట్‌లో టీడీపీ ప్రభుత్వం నిర్మించిన డయాఫ్రమ్ వాల్ 2020 ఆగస్ట్‌లో గోదావరిలో వచ్చిన వరదలకు కొట్టుకుపోయింది. సెంట్రల్ వాటర్ కమిషన్, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ గుర్తించే వరకు జగన్మోహన్‌రెడ్డి గానీ, బుల్లెట్లు దింపుతానని వీరంగం వేసిన అప్పటి రాష్ట్ర ఇరిగేషన్ మంత్రిగానీ ఎవరూ గుర్తించలేదు. జగన్మోహన్ రెడ్డి కమీషన్ల కక్కుర్తితో పోలవరం ప్రాజెక్ట్‌ని, దానిలోని జలవిద్యుత్ ప్రాజెక్ట్‌ని పూర్తిగా నాశనం చేశారు. పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ, కేంద్ర ప్రభుత్వం చెప్పినా వినకుండా జగన్‌రెడ్డి మూర్ఖంగా ముందుకెళ్లి, కొత్తగా పనులు అప్పగించిన సంస్థ, 15 నెలల వరకు ప్రాజెక్ట్ ప్రాంతంలో ఎలాంటి పనులు మొదలు పెట్టలేదు. జగన్ రెడ్డి మూర్ఖపు నిర్ణయాలు, అహంభావపూరిత, అనాలోచిత చర్యలతో పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం మరలా ప్రశ్నార్థకంగా మారింది. ఏపీ అంటే అమరావతి పోలవరంగా భావించి, చంద్రబాబు రెండు నిర్మాణాలను శరవేగంగా జరిగేలా చూశారు రాజధానిని, పోలవరాన్ని రెండుకళ్లుగా భావించి, వాటి నిర్మాణాలు పూర్తయితే రాష్ట్ర రూపురేఖలు మారిపోతాయని శ్రమించారు. కానీ జగన్ ప్రభుత్వం ఆ ఆశల్ని అడియాశలుగా మార్చి, రాష్ట్రాన్ని నాశనం చేసింది. జగన్ పాలనలో పోలవరం నిర్వాసితుల ఆర్తనాదాలు అరణ్య రోదనగానే మిగిలిపోయాయని దేవినేని ఆవేదన వ్యక్తం చేశారు.

## అరంగుళం పని కూడా చేయించలేదనే మీడియాను అనుమతించడం లేదు

2020 డిసెంబర్‌కి, 2021 జూన్‌కి పోలవరం పూర్తిచేస్తాము.. బుల్లెట్ దింపుతాము అన్న అప్పటి ఇరిగేషన్ మంత్రి అనిల్‌కుమార్ ఇప్పుడేం సమాధానం చెబుతారని దేవినేని ప్రశ్నించారు. ఆ తర్వాత ఇరిగేషన్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సంబరాల రాంబాబుకి అసలు ప్రాజెక్ట్ గురించే తెలియదు. డయాఫ్రమ్ వాల్ దెబ్బతిన్నాక రెండేళ్ల వరకు ఈ ప్రభుత్వం జర్మనీ కంపెనీని ఎందుకు డ్యామ్ సైట్‌లోకి ఎందుకు అనుమతించలేదు? చంద్రబాబు, టీడీపీ నేతలు ప్రాజెక్ట్ చూడటానికి వెళ్తుంటే పోలీసులతో ఎందుకు అడ్డుకున్నారు? నన్ను అరెస్ట్ చేయించి బుట్టాయిగూడెంలో ఎందుకు నిర్బంధించారు? పోలవరం నిషేధిత ప్రాంతమా అని ప్రశ్నించారు. చంద్రబాబు హయాంలో పోలవరం సందర్శనకు ప్రజల్ని అనుమతించారు. వారం వారం జరిగిన పనుల్ని, జరుగుతున్న పనుల్ని ఎప్పటికప్పుడు రాష్ట్రానికి తెలియచేశాము. పారదర్శకంగా, సమర్థవంతంగా పనులు జరిపించారు కాబట్టే, చంద్రబాబు అన్ని విషయాలు ప్రజల ముందు ఉంచారు. పోలవరం కుడికాలువలో పట్టిసీమ లిఫ్ట్ పెట్టి, రూ. 44వేల కోట్ల విలువైన పంట ఉత్పత్తుల్ని కాపాడి, కృష్ణాజలాలను చిత్తూరు వరకు నడిపించారు. అదే నీటితో పులివెందుల నియోజకవర్గంలోని చీనీతోటల్ని కాపాడారు. పార్టీలు, రాజకీయాలకు అతీతంగా రైతులకు న్యాయం చేయాలని చంద్రబాబు తపించారు. అలాంటి పట్టిసీమను కూడా జగన్ రెడ్డి, ఆయన చెంచాలు హేళన చేశారు. చంద్రబాబు ఇచ్చిన నీటితోనే జగన్ రెడ్డి కూడా తన భూముల్లోని చీనీ తోటల్ని కాపాడుకున్నారు. నీళ్లులేక గతంలో ఎన్నో ఇబ్బందులు పడిన రాయలసీమ రైతాంగం చంద్రబాబు నిర్మించిన పట్టిసీమ వల్ల గర్వంగా తలెత్తుకొని వ్యవసాయం చేస్తున్నారు. జగన్ రెడ్డి నాలుగేళ్లలో సాగునీటి రంగంలో అంగుళం పనులు చేయలేదు. పోలవరంలో అరంగుళం పనిచేయించలేదు కాబట్టే, దాని సందర్శనకు ఎవరినీ వెళ్లనీయడంలేదు. పోలీసుల్ని అడ్డుపెట్టి ఆఖరికి మీడియాను కూడా వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. జగన్ నాలుగేళ్లలో పట్టిసీమ పంపుల్ని బూజు పట్టించారు పురుషోత్తమపట్నం ప్రాజెక్ట్‌ని కోర్టు వివాదాల్లోనే ముంచేశారు. పోలవరం ఎడమకాలువలో తట్టమట్టి ఎత్తలేదు. ఉత్తరాంధ్ర సుజల ప్రవంతి మరలా టెండర్లు అని చెప్పి ఎక్కడ పనులు అక్కడే ఆపేయించారు. పోలవరం నిర్మాణానికి రూ.12వేల కోట్లు, రూ.17వేల కోట్లు వచ్చాయని, కేంద్రం ఇచ్చేసిందని తన మీడియాలో దుర్మార్గంగా ప్రచారం చేయించారు. 150 అడుగులు నీళ్లు నిల్వ ఉంచాల్సిన డ్యామ్ ను 135అడుగులకే ఎందుకు పరిమితం చేశారని దేవినేని ప్రశ్నించారు.

## రాష్ట్రంలో ఇరిగేషన్ మంత్రి ఉన్నారా?.

నాలుగేళ్లలో ఎంతమంది పోలవరం నిర్వాసితులకు జగన్‌రెడ్డి న్యాయంచేశారు... రాష్ట్రంలో అసలు ఇరిగేషన్ మంత్రి ఉన్నారా అని దేవినేని నిలదీశారు. పులిచింతల డ్యామ్ గేట్ కొట్టుకుపోతే, సంవత్సరంన్నర నుంచి దాన్ని పెట్టిన దిక్కులేదు. చేతగాని దద్దమ్మలు నోటికొచ్చినట్లు మాట్లాడటం తప్ప, ఎక్కడా ఏమీ చేసిందిలేదు. పులిచింతల డ్యామ్‌కు గేట్ పెట్టకపోవడానికి కారణం ఇసుక తవ్వకాల కోసమే. గుండ్లకమ్మ ప్రాజెక్ట్‌కు కూడా అందుకే గేట్ పెట్టలేదు. అన్నమయ్య ప్రాజెక్ట్ డ్యామ్ కొట్టుకుపోతే ముఖ్యమంత్రి ఏం చేశారు? సొంత కడప జిల్లాలోని ప్రజలకే న్యాయం చేయలేని ముఖ్యమంత్రి, రాష్ట్రానికి ఏం చేస్తారు? అన్నమయ్య డ్యామ్ కొట్టుకు పోయినప్పుడు కేంద్రమంత్రి షెకావత్ ఏపీ ప్రభుత్వాన్ని చీవాట్లు పెట్టారని దేవినేని గుర్తు చేశారు. జగన్ రెడ్డి నిర్వాకంతో ఇప్పుడు పోలవరంలో కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మించాలని కేంద్రం ఆలోచిస్తోంది. పోలవరం ద్రోహులుగా జగన్ రెడ్డి, ఆయన పార్టీవారు చరిత్రలో నిలిచిపోతారు. ఇసుక అమ్ముకోవడానికి ప్రాజెక్ట్‌లని, డ్యామ్‌లని గాలికి వదిలేసిన దుర్మార్గుడిగా జగన్ చరిత్రలో నిలిచిపోతారు. రూ.1500

11లో..

# ఎన్‌హెచ్‌ఆర్‌సీ ముందు హాజరు కావాలి

**- నెల్లూరు జిల్లా మెజిస్ట్రేట్, ఎస్పీకి సమన్లు -**

**- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య వెల్లడి -**



**అమరావతి (చైతన్యరథం):** నెల్లూరులో ఉదయగిరి నారాయణ అనే దళితుడు పోలీస్ కస్టడీలో మృతి చెందిన విషయమై వచ్చే ఆగస్టు 25వ తేదీన వ్యక్తిగతంగా హాజరు కావాలంటూ నెల్లూరు జిల్లా మెజిస్ట్రేట్‌కు, ఎస్పీకి జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) సమన్లు జారీ చేసిందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య తెలిపారు. ఆ మేరకు బుధవారం వర్ల ఒక ప్రకటన విడుదల చేశారు. 2022వ సంవత్సరం జూన్ 19వ తేదీన నెల్లూరులో పోలీసుల చిత్రహింసలకు గురై నెల్లూరులో ఉదయగిరి నారాయణ అనే దళితుడు పోలీస్ కస్టడీలో మరణించిన విషయం అందరికీ విదితమే. దీనిపై అదే ఏడాది జూలై 6వ తేదీన వర్ల రామయ్య జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును విచారణకు స్వీకరించిన కమిషన్.. ఉదయగిరి నారాయణ మరణానికి గల కారణాలు, కస్టోడియల్ డెత్‌పై నివేదిక పంపాలని జిల్లా మెజిస్ట్రేట్‌ను, జిల్లా ఎస్పీని పలుమార్లు అడిగింది. చివరిసారిగా ఈ ఏడాది మే 19 నాటికి నివేదిక పంపాలని తుది రిమైండర్ పంపినప్పటికి వారిరువురి నుంచి ఎటువంటి స్పందన లేదు. దీంతో ఆగ్రహించిన కమిషన్ నెల్లూరు జిల్లా మెజిస్ట్రేట్, జిల్లా ఎస్పీ ఇరువురు వచ్చే ఆగస్టు 25వ తేదీన ఉదయం 11గంటల కల్లా కమిషన్ ముందు వ్యక్తిగతంగా హాజరవ్వాలని సమన్లు జారీ చేసింది. లేని పక్షంలో ఆ తేదీనాటికి నివేదిక పంపిస్తే వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇస్తామని సమన్లలో పేర్కొన్నట్లు వర్ల తెలిపారు.

# జగన్ మూర్ఖత్వమే పోలవరానికి శాపం

10వ పేజీ తరువాయి..

కోట్లు ఇరిగేషన్ కాంట్రాక్టర్లకు దోచిపెట్టారు. కడప జిల్లాలోని మల్లిఖార్జునరెడ్డి కంపెనీకి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లాంటివాళ్లకు రూ.1500 కోట్లు దోచిపెట్టాడు. వారిద్వారా రేపు జరగబోయే ఎన్నికలకోసం జగన్ రెడ్డి, ఇప్పుడే డబ్బులు సిద్ధం చేస్తున్నారని ఆరోపించారు.

## ఢిల్లీలో మీడియాతో మాట్లాడటానికి జగన్‌రెడ్డికి ఎందుకంత భయం?

నాలుగేళ్లలో జగన్‌రెడ్డి ఎన్నిప్రాజెక్టులు నిర్మించారు... వాటిపరిధిలో ఎన్ని నిర్వాసిత కుటుంబాలకు న్యాయం చేశారు. పోలవరంలో ఎంత శాతం పనిచేయించారు. జగన్ చెప్పుకోవడానికి ఒక్క లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కూడా పూర్తిచేయలేదు.. ఇదిగో ఈ పనిచేసి, ఇన్ని ఎకరాలకు నీళ్లిచ్చానని జగన్ రెడ్డి ప్రజల ముందుకొచ్చి చెప్పగలరా అని దేవినేని సవాల్ చేశారు. చంద్రబాబు హయాంలో ఫైనల్ అయిన డీపీఆర్-2ని కేంద్రంతో ఆమోదింపచేయించుకోలేని అసమర్థుడు జగన్ రెడ్డి.. 49 నెలలుగా కేంద్రప్రభుత్వ సాయంతో రాష్ట్రానికి సాధించింది శూన్యం.. ప్రధానమంత్రితో, కేంద్రమంత్రులతో చర్చించిన విషయాలను ఢిల్లీలో మీడియాతో మాట్లాడి ముఖ్యమంత్రి బయటపెట్టాలని దేవినేని డిమాండ్ చేశారు. మీడియాతో మాట్లాడటానికి జగన్‌రెడ్డికి ఎందుకంత భయమన్నారు.

## పోలవరంలో కుంగింది జగన్‌రెడ్డి పరువు

పోలవరంలో కుంగింది గైడ్ బండ్ కాదు జగన్‌రెడ్డి.. నీ ప్రభుత్వ పరువు ప్రతిష్టలే.. నీ చేతగానితనం ప్రజలకు అర్థమైంది. మీ తండ్రి విగ్రహం పెట్టడానికి రూ.350 కోట్లుకేటాయించిన జగన్ రెడ్డి, ప్రాజెక్ట్ పరిధిలోని నిర్వాసితుల్ని కాపాడటానికి రూ.3 కోట్లు కేటాయించలేదు. సిగ్గులేకుండా ఇంకా విగ్రహాలు పెడతాను.. ఫైవ్ స్టార్ హోటళ్లు కడతానని కబుర్లు చెబుతున్నారని దేవినేని మండిపడ్డారు. పోలవరం ప్రాజెక్ట్ ఆగిపోయిన పాపం జగన్‌దే. ప్రాజెక్ట్ నిర్మాణంలో ఎందుకు ప్రయోగాలు చేశారో, వాటితో ఏం సాధించారో ప్రజలకు సమాధానంచెప్పాలి. గైడ్‌బండ్ కుంగిపోవడంపై ముఖ్యమంత్రి ఏం సమాధానంచెబుతారు? వెదిరే శ్రీరామ్ నేత్రత్వంలో కేంద్ర జలశక్తి మంత్రి ఎందుకు కమిటీ వేశారు? ఆకమిటీ పోలవరం సందర్శనకు వస్తే, తన బాగోతం బయటపడుతుందని జగన్‌రెడ్డి భయపడుతున్నారు. పోలవరం ఎత్తు తగ్గింపుపై తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యాఖ్యల్ని జగన్‌రెడ్డి, ఇరిగేషన్ మంత్రి అంబటి, అంతకు ముందు పనిచేసిన అనిల్‌కుమార్ ఎవరూ ఖండించలేదు? ఎందుకంటే అప్పటికే కేసీఆర్ నుంచి తనకు రావాల్సిన దాన్ని జగన్‌రెడ్డి పుచ్చు కున్నారు కాబట్టి. డయాఫ్రమ్ వాల్ ప్రాంతంలో ఏర్పడిన గుంతల్ని ఇసుకతో పూడ్చివేసి బిల్లులు చేసుకొని వెయ్యి కోట్లు తినేయడానికి జగన్ రెడ్డి సిద్ధమయ్యారని దేవినేని ఆరోపించారు.

# వైఎస్ భారతిపై పోస్టు పెడితేనే మహిళా కమిషన్ స్పందిస్తుందా?

- అందుకోసమే ప్రత్యేకంగా సదస్సు నిర్వహిస్తారా
- రాష్ట్రంలో మహిళలపై పెరుగుతున్న దాడుల మాటేమిటి
- సమస్యలపై చర్చించేందుకు వెళ్తుంటే అడ్డుకుంటారా?
- పోలీసులపై మండిపడ్డ తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత
- విజయవాడలోని హోటల్ ఐలాపురం వద్ద ఉద్రిక్తత



**విజయవాడ (చైతన్యరథం):** రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌ను కలిసేందుకు వెళ్తున్న తెలుగు మహిళలు, జనసేన వీర మహిళలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. విజయవాడలోని హోటల్ ఐలాపురంలో బుధవారం మహిళా కమిషన్ ఆధ్వర్యంలో సోషల్ మీడియా - మహిళలపై దాడి అంశంపై సదస్సు జరిగింది. ఈ సదస్సు గురించి వైసీపీ మినహా ఏ ఇతర పార్టీలకు మహిళా కమిషన్ సమాచారం ఇవ్వలేదు. సదస్సు జరుగుతున్నట్లు సమాచారం తెలవటంతో రాష్ట్రంలో మహిళలపై పెరిగిపోతున్న దాడుల గురించి వివరించి, వినతి పత్రం ఇచ్చేందుకు తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆధ్వర్యంలో ఐలాపురం హోటల్‌కు బయలుదేరిన మహిళా నేతలను పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. వంగలపూడి అనిత, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. సమావేశానికి అనుమతి లేదంటూ పోలీసులు వారిని అడ్డుకున్నారు. మహిళలపై దాడులు, సోషల్ మీడియాలో మహిళలకు వేధింపులపై సమావేశం జరుగుతుంటే మాకు ఎందుకు అనుమతి లేదంటూ టీడీపీ, జనసేన మహిళా నేతలు ప్రశ్నించారు. తాము శాంతియుతంగానే వెళ్లి మహిళలు ఎదుర్కొన్న సమస్యలు మహిళా కమిషన్ దృష్టికి తీసుకెళ్తామని మహిళా నేతలు చెప్పినా పోలీసులు బలవంతంగా వారిని అక్కడి నుంచి తరలించారు. రాష్ట్రంలో మహిళలపై ఇష్టానుసారంగా దాడులు జరుగుతున్నాయని, మహిళల సమస్యలపై స్పందించని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ... వైఎస్ భారతిపై పోస్టు పెట్టగానే సెమినార్ నిర్వహించడం దారుణమన్నారు. మహిళల సమస్యలపై సెమినార్‌కు వెళ్తుంటే అడ్డుకుంటారా అని మండిపడ్డారు. మహిళా కమిషన్ వ్యవహరిస్తున్న తీరుపై వివిధ రాజకీయ పార్టీలకు చెందిన మహిళా నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

చైతన్యరథం

# టిడ్కో ఇళ్ళ నుంచి ఐటీ పార్క్ వరకు అభివృద్ధి చేసిన ఘనత టీడీపీదే

★వైసీపీ ప్రభుత్వ అరాచకాలు తిప్పికొట్టడంలో లోకేష్ పోరాటం అమోఘం ★ మతిస్థిమితం లేని మహిళల నుంచి చిన్న పిల్లల వరకు రక్షణ లేదు ★ లక్షల కోట్ల రూపాయలు దోచుకొని వైసీపీ నాయకులు జేబులు నింపుకుంటున్నారు ★ మన భవిష్యత్ కోసం, మన పిల్లల భవిష్యత్ కోసం వైసీపీని రాష్ట్రం నుంచి పారదోలాలి ★ బస్సు యాత్రల్లో టీడీపీ నేతలు



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యునతి కోసం భవిష్యత్తుకు గ్యారెంటీ అని తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టో వివరాలపై రాష్ట్ర ప్రజలకు అవగాహన కల్పించేందుకు టీడీపీ చేపట్టిన చైతన్య రథయాత్ర (బస్సు యాత్ర)లు బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా జరిగాయి.

**జోన్-1లో..**

విజయనగరం పార్లమెంట్ పరిధిలోని నెల్లిమర్ల నియోజకవర్గంలో నియోజకవర్గం ఇంఛార్జి కర్రోతు బంగార్రాజు ఆధ్వర్యంలో చైతన్య రథయాత్ర జరిగింది. ముందుగా నెల్లిమర్ల నగర పంచాయతీలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రామతీర్థం శ్రీరామాలయం దేవాలయంలో పూజలు నిర్వహించి తంగుడుబిల్లి మీదుగా కమావరం వద్ద పార్టీ చేరికలు సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. తరువాత గునపురెడ్డిపాలెం గ్రామంలో పల్లి రిజర్వాయర్ కాలువను సందర్శించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద సెల్ఫీ చాలెంజ్ చేపట్టారు. అలాగే భోగాపురం మండలం కంచేరపాలెం గ్రామం వద్ద హూద్ హూద్ ఎన్టీఆర్ ప్రత్యేక గృహ నిర్మాణ పథకం కింద నిర్మించిన తుఫాన్ ఇళ్లను నిర్మాణం పూర్తయినప్పటికీ నేటికీ లబ్ధిదారునికి ఇవ్వకపోవడంతో సెల్ఫీ చాలెంజ్ చేశారు. తిరిగి కంచేరు బైరెడ్డిపాలెం, రాయవలస మీదుగా రావాడ గ్రామంలోని ఏర్పాటుచేసిన నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ చేసిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమం నిర్వహించి. రాత్రి స్థానికులతో కలిసి భోజనం చేసిన అనంతరం అదే గ్రామంలో పల్లెనిద్ర చేశారు. ఈ కార్యక్రమంలో పూసపాటి అశోక్ గజపతిరాజు, కిమిడి నాగార్జున, గుమ్మడి సంధ్యారాణి, కావలి ప్రతిభా భారతి, కొండ్రు మురళీ, కిమిడి రాం మల్లిక్ నాయుడు, వేపాడ చిరంజీవి రావు, కొండపల్లి అప్పలనాయుడు, కోళ్ల లలిత కుమారి, బేబీ నాయన, ఎల్ఎల్ నాయుడు, మహంతి చిన్నంనాయుడు, ఐ.వి.పి.రాజు, సువ్వాడ రవి శేఖర్, కంది చంద్రశేఖర్ రావు, కడగల ఆనంద్ కుమార్ ,కర్రోతు సత్యనారాయణ, సువ్వాడ వనజాక్షి, పతివాడ తమ్మినాయుడు, పతివాడ అప్పలనారాయణ, పతివాడ అప్పలనాయుడు, మహంతి శంకర్రావు, పల్లె భాస్కరరావు, బైరెడ్డి లీలావతి, గేదెల రాజారావు ,లంక అప్పలనాయుడు, అట్టాడ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

**జోన్ 2లో..**

టిడిపి చైతన్య రథయాత్ర బుధవారం కాకినాడ జిల్లా పెద్దాపురం నియోజకవర్గంలో నిర్వహించారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు పెద్దాపురం మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబు నివాసం నుంచి బస్సుయాత్ర ప్రారంభమైంది. పెద్దాపురం మరిడమ్మ ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం బస్సుయాత్ర ముందుకు సాగింది. అక్కడ నుండి పెద్దాపురం మున్సిపల్ సెంటర్, మెయిన్ రోడ్, సినిమా సెంటర్ మీదుగా వాలుతిమ్మాపురం చేరుకుని టిడిపి హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్ళ వద్ద సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. అక్కడ నుండి కొత్తపేట, దర్గా సెంటర్, గుడివాడ, సిరివాడ, కాండ్రకోట, మర్లావ, తిరుపతి, చంద్రమాంపల్లి, దివిలి, పులిమేరు, గోరింట, వడ్లమూరు, డి.రాగంపేటల మీదుగా సామర్లకోట చేరుకుంది. సామర్లకోట పట్టణంలో గాంధీబొమ్మ సెంటర్, బ్రౌన్ పేట, క్లాత్ సెంటర్, మఠం సెంటర్ మీదుగా పూర్ణ కళ్యాణ మండపం వరకూ చైతన్యరథ యాత్ర సాగింది.

టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ.... రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారంటీ ఇస్తూ చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోను ప్రజలందరూ స్వాగతిస్తున్నారని తెలిపారు. ప్రజలు వైసీపీ పాలనతో విసిగిపోయి టిడిపికి ఓట్లేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన చెప్పారు. పెద్దాపురం నియోజకవర్గంలో బస్సుయాత్రలో గ్రామగ్రామాన ప్రజల నుండి లభించిన స్పందన అపూర్వమని చెప్పారు. టిడిపి హయాంలో పెద్దాపురం నియోజకవర్గాన్ని సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దామని తెలిపారు. ఈ నాలుగేళ్ల వైసీపీ పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని మండిపడ్డారు. వచ్చేది మళ్ళీ టిడిపి ప్రభుత్వమేనని, రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారంటీ ఇస్తూ చంద్రబాబు ప్రకటించిన హామీలు ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకువస్తాయని చినరాజప్ప చెప్పారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 19 అసెంబ్లీ సీట్లలో టిడిపిని గెలిపించి చంద్రబాబుకు కానుకగా ఇద్దామని ఆయన అన్నారు.

టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ వైసీపీ నాలుగేళ్ల పాలనలో రాష్ట్రం 40 ఏళ్లు వెనక్కుపోయిందన్నారు. జగన్ రెడ్డి అరాచక పాలనపై నాలుగేళ్లుగా టిడిపి చేస్తున్న పోరాటం ఫలిస్తోందన్నారు. ప్రజల్లో చైతన్యం మొదలైందని, వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు సిద్ధమవుతున్నారని చెప్పారు. టిడిపి మినీ మేనిఫెస్టోను ఇంటింటికీ ప్రచారం చేసి చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలని పిలుపునిచ్చారు. బాదుడే బాదుడు, ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాలను మించి మన భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రజలు ఆదరిస్తున్నారని చెప్పారు. చినరాజప్ప సారథ్యంలో పెద్దాపురం నియోజకవర్గం చక్కటి అభివృద్ధి సాధించిందని, చినరాజప్పకు హ్యాట్రిక్ విజయాన్ని అందించి మరింత అభివృద్ధి చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

టిడిపి ఇంఛార్జి రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ టిడిపి మినీ మేనిఫెస్టోలోని అంశాలను సమగ్రంగా వివరించారు. దేశంలో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందే టిడిపి అని, ఎన్టీఆర్ నాడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చంద్రబాబు మరిన్ని పెంచి ప్రజలకు అందించారని తెలిపారు. టిడిపి హయాంలో అమలు చేసిన పలు సంక్షేమ పథకాలను రద్దు చేసి వైసీపీ పేదల పొట్టకొట్టింద న్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రం నాశనమైపోయిందని, అందుకే రాష్ట్ర పునర్నిర్మాణం కోసం భవిష్యత్తుకు గ్యారంటీ ఇస్తూ చంద్రబాబు మినీ మేనిఫెస్టో ప్రకటించారని చెప్పారు.

మాజీ మంత్రి కె.ఎస్. జవహర్ మాట్లాడుతూ సామాజిక న్యాయానికి పుట్టినిల్లు తెలుగుదేశం అని చెప్పారు. దళితులు, బీసీల అభ్యున్నతికి టిడిపి ప్రభుత్వమే పెద్దపీట వేసిందన్నారు. దళితులు నా మేనమామలు అని చెప్పిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఆ దళితుల పైనే హత్యలు, అత్యాచారాలు చేయిస్తున్నాడని ఆరోపించారు. ఇసుక అక్రమ రవాణాను ప్రశ్నించినందుకు దళిత యువకుడు వరప్రసాదుకు శిరోముండనం చేశారని, కరోనా సమయంలో మాస్క్ అడిగిన పాపానికి డాక్టర్ సుధాకర్ ను పిచ్చివాడని ముద్ర వేసి చంపేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబుకు సన్మానాలు చేసిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు.

మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ.. రాక్షస పాలనకు నిదర్శనం వైసీపీ ప్రభుత్వం అన్నారు. అరాచకం, విధ్వంసం అజెండాగా వైసీపీ ఈ రాష్ట్రాన్ని పాలిస్తోందని, అదేమని ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయించి

13లో..

# టిడ్కో ఇళ్ళ నుంచి ఐటీ పార్క్ వరకు అభివృద్ధి చేసిన ఘనత టీడీపీదే





12వ పేజి తరువాయి..

వేధిస్తోందన్నారు. రాష్ట్రం బాగుపడాలంటే తిరిగి చంద్రబాబు పాలన రావాలన్నారు. పెద్దాపురం నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో చైతన్య రథయాత్రకు విశేష స్పందన లభించడంతో సభా ప్రాంగణానికి రావడంలో తీవ్ర జాప్యం జరిగింది. దీంతో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సభకు అధ్యక్షత వహించి నడిపించారు. ఈ సభలో మాజీ మంత్రులు చిక్కాల రామచంద్రరావు, పీతల సుజాత, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, మాజీ ఎంపి ఎజెవి బుచ్చిమహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అయితాబత్తుల ఆనందరావు, పెందుర్తి వెంకటేష్, దాట్ల బుచ్చిబాబు, బూరుగుపల్లి శేషారావు, పిల్లి అనంతలక్ష్మి, చిల్లా జగదీశ్వరి, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, నర్సాపురం టిడిపి ఇంఛార్జి పొత్తూరి రామరాజు, ప్రత్తిపాడు టిడిపి ఇంఛార్జి వరుపుల సత్యప్రభ, కాకినాడ నగరపాలక సంస్థ మాజీ మేయర్ సుంకర పావని, రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి మోకా ఆనందసాగర్, పెద్దాపురం మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబు రాజు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు డొక్కా నాథ్ బాబు, యర్రా వేణుగోపాలరాయుడు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి కటకంశెట్టి ప్రభాకర్, కాలా సత్తిబాబు, కాకినాడ రూరల్ టిడిపి నాయకులు పెంకే శ్రీనివాసబాబా, పేరాబత్తుల రాజశేఖర్, వాసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**జోన్ 3లో..**

గుంటూరు పార్లమెంట్ పరిధిలోని మంగళగిరి నియోజకవర్గంలో బుధవారం టిడిపి చైతన్య రథయాత్ర జరిగింది. మండల కేంద్రం దుగ్గిరాల హెచ్.పి గ్యాస్ కంపెనీ నుంచి బస్సుయాత్ర ప్రారంభించారు. ముస్లిం సెంటర్ లోని కొత్త లాకులు జెండా చెట్టు వద్ద కొబ్బరికాయలు కొట్టి ర్యాలీగా మార్కెట్ యార్డు వరకు నాయకులు నడుచుకుంటూ వెళ్ళారు. దుగ్గిరాల శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దుగ్గిరాల పోలీస్ స్టేషన్ వద్ద రోడ్డుపై అధ్వానంగా ఉన్న నీటి గుంత వద్ద సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. తర్వాత గాంధీ, అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, ఎన్.టి ఆర్, పొట్టి శ్రీములు, ఏకలవ్యుని విగ్రహాలకు నివాళులర్పించారు. పోలీస్ స్టేషన్ వద్ద ఉన్నటువంటి చర్చిలో ప్రార్థనలలో పాల్గొన్నారు. దారిపొడవునా మహిళలు హారతులతో నాయకులకు స్వాగతం పలికారు. ప్రజలకు భవిష్యత్తు టీడీపీతోనే సాధ్యం అంటూ భరోసా కల్పిస్తూ టీడీపీ నాయకులు కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం దుగ్గిరాల పసుపు మార్కెట్ యార్డును పరిశీలించి రైతు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మార్కెట్ యార్డులో టీడీపీ హయాంలో ఏర్పాటు చేసిన శిలాఫలకం వద్ద సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. తదుపరి రేవేంద్రపాడులో శిథిలావస్థకు చేరిన పెద్ద బ్రిడ్జి వద్ద సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామంలోని వై గార్డెన్స్ నందు నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అనంతరం వర్షాన్ని సైతం లెక్కచేయకుండా టీడీపీ హయాంలో నిర్మించిన ఏపీఐఐసీ, టిడ్కో ఇళ్ల వద్ద సెల్ఫీ ఛాలెంజ్ చేశారు.

మాజీ మంత్రి కన్నా లక్ష్మి నారాయణ మాట్లాడుతూ.. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో దోపిడి, అరాచకం ఒక్కటే జరుగుతుందని విమర్శించారు. రాష్ట్రంలో అసమర్ధ ప్రభుత్వం పాలన చేస్తుందని దుయ్యబట్టారు. ఏపీలో పూర్తిగా వ్యవసాయ రంగం నష్టపోయేలా జగన్ నిర్ణయాలు తీసుకుంటున్నారని అన్నారు. రైతులకు విత్తనం దొరకదని, పండించిన పంటకు గిట్టుబాటు ధర కూడా ఈ ప్రభుత్వంలో దక్కడం లేదని విమర్శించారు. ఆరుగాలం శ్రమించిన పసుపు రైతులకు సరైన ధర లభించడంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. నాలుగు సంవత్సరాలుగా పసుపు రైతులు నష్టపోతూనే ఉన్నారన్నారు. వైసీపీ అనుసరిస్తున్న విధానాల వలన రైతు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని వ్యాఖ్యనించారు. హమాలీలకు ఇవ్వాల్సిన డబ్బులు, బట్టలు కూడా ఇవ్వలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉందని దుయ్యబట్టారు. ఇటీవల కురిసిన వర్షాలకు పంటలు దెబ్బతిని రైతుల నష్టపోతే రైతులను ఆదుకోకపోగా పంట నష్టం అంచనా కూడా చేయలేదని ఆరోపించారు. లోకేష్ ను గెలిపిస్తే నియోజకవర్గం అభివృద్ధి చెందటంతో పాటు మార్కెట్ యార్డ్ కూడా అభివృద్ధి చెందుతుందని వ్యాఖ్యనించారు. దోపిడీ, హత్యా రాజకీయాలకు రాష్ట్రంలో చోటులేదని, రాష్ట్రాభివృద్ధికి పాటుపడే చంద్రబాబునాయుడుకే ఈ సారి ప్రజలు పట్టం కడతారని చెప్పారు.

మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ.. రాష్ట్ర సంపదను అమూల్‌కు దోచిపెడుతూ సీఎం జగన్ క్విడ్‌ప్రోకోకు పాల్పడుతున్నారని, వందల కోట్ల విలువైన రాష్ట్ర సంపదను అప్పనంగా కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర సంపదను అమూల్‌కు దోచిపెడుతున్నారని... విజయ డెయిరీని అభివృద్ధి చేసే ఉద్దేశం ఈ ముఖ్యమంత్రికి లేదన్నారు. తెలుగుజాతి నిర్మించుకున్న డెయిరీలను వదిలేసి గుజరాత్‌కు చెందిన అమూల్‌ను ఎందుకు తీసుకొచ్చారో చెప్పాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు. తన కేసుల మాఫీకి గుజరాత్ వాళ్లు తోడ్పాటు అందిస్తారనే స్వార్థంతో జగన్ అమూల్‌కు పెద్దపీట వేస్తున్నారన్న విషయం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. మోదీ, అమిత్ షా వద్ద పరపతి కోసం అమూల్ డెయిరీని మధ్యవర్తిగా పెట్టుకున్నట్లు కనిపిస్తుందన్నారు. జగన్ తన ప్రసంగాల్లో పేదలు, పెత్తందార్లు అంటూ కొత్త పల్లవి అందుకున్నారని... దేశంలోనే ధనిక ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి.. ఆయన్ను మించిన పెత్తందారు ఎవరని ప్రత్తిపాటి ప్రశ్నించారు. పేదలను పేదలుగా ఉంచాలన్నదే జగన్ దురాలోచన అని పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వంలో రహదారులకు మరమ్మతులు చేయకపోవడంతో అత్యంత అధ్వానంగా తయారయ్యాయని.. గోతుల రోడ్లతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా పల్లె రోడ్లన్నీ అధ్వానస్థితికి చేరుకున్నాయని ప్రత్తిపాటి తెలిపారు. వైకాపా నాలుగేళ్ల పాలనలో ప్రజలంతా నరకాన్ని చూశారని.. మరో పది నెలలు ఆగితే ప్రజల కష్టాలు తొలగిపోతాయని ప్రత్తిపాటి తెలిపారు. కష్టాల్లో ఉన్న ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇచ్చేందుకు చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించారని తెలిపారు. పది నెలల ఆగితే తమ కష్టాలు తొలగిపోతాయనే సంతోషంలో ప్రజలంతా ఉన్నారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పెట్టుబడి వ్యయం రూ 75 వేలు నుంచి రూ లక్ష 50 వేలు వరకు పెరిపోతే ధర మాత్రం కేవలం రూ. 4500 మాత్రమే ఉందని ఎద్దేవా చేశారు. జగన్ వచ్చిన తర్వాత రైతులకు వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు, గొర్రెలు ఏమి ఇవ్వడం లేదని ఎద్దేవా చేశారు. టీడీపీ హయాంలో పసుపు నిల్వలు అన్నింటిని క్వింటా రూ. 6500 పెట్టి కొనుగోలు చేసినట్లు గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం రైతులు, రైతు కూలీలపై కూడా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు. పసుపు రైతులకు మద్దతు ధర ఇచ్చి క్వింటా పసుపును రూ 10 వేలకు కొనుగోలు చేయాని, టీడీపీ హయాంలో ఇచ్చినట్లుగానే రైతులకు టార్పాలిన్లు, రైతులకు భోజనం, లోన్లు, హమాలీలకు బట్టలు ఇవ్వాలని, ఆకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



టీడీపీ జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... టీడీపీ హయాంలోనే దుగ్గిరాల మార్కెట్ యార్డును అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. రైతులకు న్యాయం చేసే పార్టీ ఏదైనా

14లో..

చైతన్యరథం

# టిడ్కో ఇళ్ళ నుంచి ఐటీ పార్క్ వరకు అభివృద్ధి చేసిన ఘనత టీడీపీదే

13వ పేజీ తరువాయి..

ఉంది అంటే అది ఒక్క టీడీపీ పార్టీయే అని అన్నారు. టీడీపీ ప్రభుత్వంలో రైతుల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించిందన్నారు. ఇప్పుడు ఉన్న వ్యవసాయ మంత్రికి దొంగతనాలు చేయించడం తప్ప మరొకటి తెలియదని విమర్శించారు. మార్కెట్ లో టమాటా ధర 160 ఉంటే సీఎం ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పోలవరంను ఒక శాతం కూడా పూర్తి చేయలేకపోయారని ఆరోపించారు. రాష్ట్రంలో అవినీతి ఏరులైపారుతుందని విమర్శించారు. రైతులంటే వైసీపీ ప్రభుత్వానికి బాగా చులకన అని ఎద్దేవా చేశారు. నియోజకవర్గ ప్రజలను నమ్మి నారా లోకేష్ సేవా చేస్తున్నారు. లోకేష్ ను గెలిపించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. గత ప్రభుత్వం హయాంలో 139 పథకాలను అమలుచేసిన ఘనత సాధించింద న్నారు. పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడిందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చింది మొదలు దోచుకోవడం, దాచుకోవడం అనే పథకాన్ని కనిపెట్టారేమే అనే విధంగా తయారయ్యారని అన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే మంగళగిరి నియోజకవర్గం లోని పేదలందరికీ 20 వేల ఇళ్లు, 18ఏళ్ళు నిండిన మహిళకు నెలకు 1500, ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటూన్నా ఏడాదికి 15000, ప్రతి కుటుంబానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఆర్ టీ సి బస్ లో ఉచిత ప్రయాణం, రాష్ట్రంలోని ప్రతి రైతు కు ఏడాదికి 20వేల ఆర్థిక సహాయం, రాష్ట్రంలోని నిరుద్యోగులకు 20లక్షల ఉద్యోగాలు, ప్రతి నిరుద్యోగికి యువగళం నిధి కింద నెలకు 3వేలు, ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి ఇస్తారని గుర్తు చేశారు.

మాజీ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు మాట్లాడుతూ... దేశంలో రైతులు ఆత్మహత్యలు చేసుకున్న రాష్ట్రాలలో ఏపీ ముందంజలో ఉందన్నారు. ఆకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. గ్రావెల్ గజదొంగ ఆర్కే అని విమర్శించారు. ఆర్కే అక్రమ ఇసుకలోనే కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారని ఆరోపించారు. టీడీపీ హయాంలోనే రైతులకు నూరు శాతం న్యాయం జరిగిందని చెప్పారు. సంపద సృష్టించాలన్నా, సంపదను పంచాలన్నా చంద్రబాబుకే సాధ్యం అన్నారు. వైసీపీ నాయకులు రాష్ట్రం సంపద లక్షల కోట్లరూపాయలు దోచుకొని జేబులో దాచుకున్నారని ఆరోపించారు. రైతులు పండించిన పంటకు గత 4సంవత్సరాలుగా గిట్టుబాటు ధరలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. లోకేష్ యువగళం పాదయాత్రతో వైసీపీ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మంగళగిరి ఎమ్మెల్యేగా లక్ష ఓట్లతో కార్యకర్తలు గెలిపించబోతున్నారని జోస్యం చెప్పారు. ప్రాజెక్టులు అన్నీ పూర్తి అవ్వాలంటే మరల చంద్రబాబు అధికారంలోకి రావాలని పేర్కొన్నారు.

టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ... 2014లో లోటు బడ్జెట్లో ఉన్న సమయంలో ఎలాంటి అప్పు చేయకుండా సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందించామన్నారు. మంగళగిరిలో టిడ్కో ఇళ్ళ నుంచి ఐటీ పార్క్ వరకు అభివృద్ధి చేసిన ఘనత టీడీపీదే అని వ్యాఖ్యనించారు. 2019 ఎన్నికల్లో టీడీపీ ఓడిపోవడానికి ప్రధాన కారణం ప్రచార లోపం అని చెప్పారు. మతిస్థిమితం లేని మహిళల నుంచి చిన్న పిల్లల వరకు రక్షణ లేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. రాష్ట్రంలో టీడీపీ కార్యకర్తలు నుంచి నాయకులు వరకు ప్రాణాలు పణంగా పెట్టి పార్టీని నడిపిస్తున్నట్లు తెలిపారు. మన భవిష్యత్ కోసం మన పిల్లల భవిష్యత్ కోసం వైసీపీని రాష్ట్రం నుంచి పారదోలాలని పిలుపునిచ్చారు. నా మీద కూడా కేసులు నమోదు చేశారు. గత మూడేళ్ళ కిందట ఓ మహిళ వచ్చి తన కొడుకు గంజాయికి బానిస అయ్యాడని వాపోతే నా మీదే ఆ మహిళతోనే తిరిగి కేసు పెట్టించారన్నాను.

**జోన్ 5లో..**

కర్నూలు పార్లమెంట పరిధిలోని, ఆలూరు నియోజకవర్గంలో నియోజకవర్గ ఇంచార్జీ కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో బస్సు యాత్ర నిర్వహించారు. మొదటగా ఆస్పరిలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసిన అనంతరం స్థానిక సర్కిల్‌లో కార్యకర్తలను, ప్రజలను ఉద్దేశించి నాయకులు ప్రసంగించారు. అనంతరం జొహరాపురంలో నీటి ఎద్దడి వల్ల బీడువడిన పంటపొలాల దగ్గర సెల్ఫీ తీసుకున్నారు. అక్కడ నుండి చిన్నహొతూరు గ్రామంలో స్థానిక ప్రజలతో సమావేశమయ్యారు. అక్కడ నుండి పెద్దహొతూరు గ్రామంలో వీరబ్రహ్మేంద్రస్వామి మఠాన్ని నాయకులు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలూరు గ్రామంలోకి స్థానిక నాయకులు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ తో బస్సుయాత్రను ఆహ్వానించారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్ వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఆక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో నాయకులు పాల్గొని భవిష్యత్ కు గ్యారెంటీ మిని మానిఫెస్టో ను ప్రజలు వివరించారు. అనంతరం మైనారిటీ సోదరులతో సమావేశమయ్యారు. అనంతరం కమ్మరచేదు గ్రామంలో రచబండ కార్యక్రమం నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో కర్నూలు పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు, యం.ఎల్.సి, బి.టి.నాయుడు, పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి, అనంతపురం పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు కాలవ శ్రీనివాసులు, హిందూపురం పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు బి.కె.పార్థసారథి, మాజీ మంత్రి పరిటాల సునీత, నియోజకం పార్టీ పరిశీలకులు ఆదినారాయణ, మాజీ మంత్రి కె.ఇ.ప్రభాకర్, నియోజకవర్గం ఇంచార్జీలు కె.ఇ.శ్యాం కుమార్ (పత్తికొండ), ఆకేపోగు ప్రభాకర్ (కోడుమూరు), పి.తిక్కా రెడ్డి (మంత్రాలయం), కె.మీనాక్షి నాయుడు (ఆదోని), రాష్ట్ర పార్టీ కార్యదర్శి పి.జి. నరసింహులు యాదవ్, వైకుంటం శివప్రసాద్, వైకుంటం జ్యోతి,పి.జి.రాంపుల్లయ్య యాదవ్, సి.ఎస్.నారాయణ రెడ్డి, రాంభీం నాయుడు, పార్లమెంట్ బి.సి సెల్ అధ్యక్షుడు సత్రం రామక్రిష్ణుడు, అన్ని మండలాల మండలపార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ ఇంచార్జీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.









**నేటి (06-07-2023) భవిష్యత్తుకు గ్యారంటీ టీడీపీ బస్సు యాత్రల వివరాలు**

**జోన్-1లో..**

విజయనగరం పార్లమెంట్‌లోని చీపురుపల్లి నియోజకవర్గంలో అచ్చితపురం నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

**జోన్-2..**

కాకినాడ పార్లమెంట్‌లోని పిఠాపురం నియోజకవర్గం పిఠాపురం టౌన్ నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

**జోన్-4లో..**

చిత్తూరు పార్లమెంట్‌లోని పూతలపట్టు నియోజకవర్గంలో కాణిపాకం ఆలయం నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

**జోన్-5లో..**

కర్నూలు పార్లమెంట్‌లోని ఆదోని నియోజకవర్గంలోని నారాయణపురం ఆదోని నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.



# వైసీపీ పాలనలో రాష్ట్ర భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది

- అడ్డగోలుగా ఇసుకమాఫియా
- మూడేళ్లలో 21,575 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డాడం
- రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు రాక
- స్వయం ఉపాధికి ప్రభుత్వం నుండి సహకారం అందక
- మాజీ మంత్రి కోండ్రు -



**నెల్లిమర్ల (చైతన్యరథం):** విజయనగరం జిల్లా నెల్లిమర్ల నియోజకవర్గంలో భవిష్యత్తు గ్యారంటీ చైతన్యరథం బస్సు యాత్ర కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీ మోహన్ వైసీపీ పాలనలో రాష్ట్ర భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, వైసీపీ ప్రభుత్వం పాలనలో నిరుద్యోగ యువతీ యువకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వైసీపీ పాలనలో రాష్ట్రం గాడితప్పిందన్నారు. అడ్డగోలుగా నిత్యావసర ధరలు, ఇసుకమాఫియా, రాష్ట్రంలో తీవ్రమైన తాగునీటి సమస్య, రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. చంద్రబాబు చేపట్టిన ఆర్థిక సంస్కరణలు, విద్యుత్ సంస్కరణలు దేశానికి నూతన మార్గ నిర్దేశనం చెయ్యటమే కాకుండా, చంద్రబాబు నోట ముందుగా వచ్చిన సంపద సృష్టి అన్న పదం రాజకీయ నేతలనే కాదు ఆర్థికవేత్తలను. పారిశ్రామిక 'వేత్తలను సైతం ఆకర్షించచిందన్నారు. గ్రామిణాభివృద్ధి కోసం రాష్ట్రానికి కేటాయించిన కేంద్రం నిధులను వైసీపీ ప్రభుత్వం దారిని మళ్లించడంతో పాటు గ్రామాలు అభివృద్ధికి నోచుకోక కుంటి పడ్డాయన్నారు. 75% పోలవరాన్ని పూర్తిచేస్తే కనీసం 10% పనులు కూడా వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండి చెయ్యలేక పోయారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వంలో రైతులకు పెట్టుబడులు విపరీతంగా పెరిగాయని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడే మళ్లీ మంచిరోజులు వస్తాయన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి అమలు కాని హామీలు, మోసకారి మాటలతో ప్రజలను నట్టేట ముంచారన్నారు. ప్రతీ ఏడాది జాబ్ క్యాలెండర్.మెగా డీఎస్సీ అంటూ ప్రగల్బాలు పలికి నిరుద్యోగులను మోసం చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వం తాము అధికారంలోకి రాగానే రెండున్నర లక్షల ఉద్యోగాల భర్తీ, ప్రతి ఏటా జనవరి 1న జ్యాబ్ క్యాలెండర్ అంటూ ప్రగల్బాలు పలికిన జగన్ రెడ్డి నిరుద్యోగుల్ని నిలువునా మోసం చేశారన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు లేక, రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు రాక, స్వయం ఉపాధికి ప్రభుత్వం నుంచి సహకారం అందక రాష్ట్ర భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఉపాధి, ఉద్యోగాలు లేక రాష్ట్రంలో గత మూడేళ్లలో 21,575 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి చెప్పడాన్ని కోండ్రు గుర్తుచేశారు. తెలుగుదేశం పార్టీ హయాం లో పరిశ్రమల ద్వారా 5.13 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. కానీ నాలుగేళ్ల వైసీపీ పాలనలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కమీషన్ల కక్కుర్తితో మూడున్న రేళ్లలో 17 లక్షల కోట్ల పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు తరిమేసి 34 లక్షల మంది యువత ఉపాధికి గండి కొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి నిర్మాణంతో 15 లక్షల ఉద్యోగాల కల్పనకు శ్రీకారం చుడితే జగన్ రెడ్డి అమరావతిని సైతం నిర్వీర్యం చేశారన్నారు. టీడీపీ హయాంలో 2సార్లు డీఎస్సీ నిర్వహించి 18 వేల ఉద్యోగాలిచ్చామన్నారు. కానీ ప్రతి ఏటా మెగా డీఎస్సీ నిర్వహిస్తామన్న జగన్ రెడ్డి ఒక్క టీచర్ ఉద్యోగం భర్తీ చేయలేదన్నారు. ఐటీ అభివృద్ధితో 34 వేల ఉద్యోగాలు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా 64,000 ఉద్యోగాలిచ్చామని జగన్ రెడ్డి ఐటీ కంపెనీలు తరిమేసి అక్రమ కేసులతో స్కిల్ డెవలప్మెంట్‌ని నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. నిరుద్యోగ యువతకు ప్రభుత్వ పనుల్లో కాంట్రాక్టులు ఇస్తానన్న జగన్ రెడ్డి ఎన్ని కాంట్రాక్టులిచ్చారని ఎంతమందిని కాంట్రాక్టర్లుగా తయారు చేశారని నిలదీశారు. చంద్రబాబు నాయుడు ప్రతినెల 6 లక్షల మంది నిరుద్యోగ యువతకు రెండువేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తే జగన్ రెడ్డి దాన్ని రద్దు చేశారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పోరేషన్ల యువతకు సబ్సిడీ బ్యాంకు రుణాలతో స్వయం ఉపాధి కల్పిస్తే జగన్ రెడ్డి రద్దు చేసి నిరుద్యోగుల పొట్ట కొట్టారని ఘాటుగా విమర్శించారు. కేంద్రం మెదలు వంచి సాధిస్తానన్న ప్రత్యేక హెూదా ఏమైందో చెప్పాలని కోండ్రు సీఎం జగన్ మోహన్ రెడ్డిని డిమాండ్ చేశారు. మళ్లీ చంద్రబాబు అధికారంలోకి వస్తేనే రాష్ట్ర సంక్షేమం అని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# పాలన చేతకాక పేదలను దోచుకుంటున్నారు

- టీడీపీతోనే 'భవిష్యత్తు గ్యారెంటీ'
- మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణమూర్తి




**కాకినాడ (చైతన్యరథం) :** సంపద సృష్టించడం, సజావుగా పాలన సాగించడం చేతకాని ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలను దోచుకుంటున్నారని కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణమూర్తి విమర్శించారు. కాకినాడ రూరల్ నియోజకవర్గం లోని కరప మండలం యండమూరు గ్రామంలో బుధవారం రాష్ట్ర టీడీపీ పిలుపు మేరకు భవిష్యత్తుకు గ్యారెంటీ, "వస్తున్నా- మీ గ్రామానికి - మీ అనంతలక్ష్మి" 7వ రోజు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, కష్టాలను అడిగి తెలుసుకున్నారు. టీడీపీ మొదటి విడతలో మేనిఫెస్టో కరపత్రాలను గ్రామ ప్రజలకు అందజేస్తూ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తే 'భవిష్యత్తు గ్యారెంటీ' అని అన్నారు. పూర్ టు రిచ్ అనే పథకం ద్వారా పేదలందరినీ ఆర్థికంగా అభివృద్ధి చేయాలని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు లక్ష్యంగా పెట్టుకున్నారని, అందుకే టీడీపీ హయాంలో ధరలు పెరగకుండా ఆర్టీసీ చార్జీలను పెంచకుండా పేదలపై ఎటువంటి భారం లేకుండా పాలన చేశారన్నారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రజలకు ఇచ్చిన దాని కంటే వైసీపీ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా చెత్తపన్ను, కరెంటు ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీలు, ఇంటిపన్ను, గ్యాసు, డీజిల్, నిత్యావసరాల ధరలను పెంచి ప్రజలను వేధింపులకు గురిచేస్తోందని పేర్కొన్నారు. పాత పథకాలకు పేర్లు మార్చి హడావుడి చేస్తున్నారు తప్ప కొత్తగా చేసిందేమీ లేదని దుయ్యబట్టారు. ప్రతిఏటా ఏదో ఒక సాకుతో ప్రభుత్వ పథకాలు పొందాల్సిన లబ్ధిదారుల సంఖ్యను కుదిస్తున్నారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వానికి ప్రజా స్వామ్యంపై ఏమాత్రం గౌరవం లేదని, ప్రతిపక్షాలను అంతం చేసైనా అధికారం దక్కించుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. అధికారం కోసం, అప్పులు చేసి వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరి చేసిందని ఆరోపించారు. పేదల భవిష్యత్‌కు భరోసా చంద్రబాబునాయుడు మాత్రమేనని అన్నారు. టీడీపీ మేనిఫెస్టోలోని ప్రకటించిన మహాశక్తి, అన్నదాత, యువగళం పేరుతో నిరుద్యోగ భృతి, ఇంటింటికీ కుళాయి, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, బీసీలకు రక్షణ, అమ్మకు వందనం తదితర పథకాలు జనరంజకంగా ఉందని, చంద్రబాబుపై నమ్మకంతో ప్రజలు ఆయన హామీలను విశ్వసిస్తున్నారన్నారు. మహిళలు, యువత, నిరుద్యోగులు, రైతులు చంద్రబాబు పాలన కోసం ఎదురు చూస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో తిరిగి చంద్రబాబును ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని, ఆయనే రాష్ట్రాన్ని గాడిలో పెట్టగలరని, చంద్ర బాబుతోనే మన భవిష్యత్తుకు గ్యారెంటీ అన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే భవిష్యత్తుకు గ్యారెంటీలో ఇచ్చిన హామీలను అమలు చేస్తామన్నారు. అంతకుముందు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు నులుకుర్తి వీరన్న అధ్యక్షతన గ్రామ కమిటీ సమావేశాన్ని, రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు.

చైతన్యరథం

# రాష్ట్ర సంపదను అమూల్‌కు దోచుపెడుతున్న జగన్

- అమూల్‌కు దోచిపెడుతూ జగన్ క్విడ్‌ప్రోకోకు పాల్పడుతున్నారు.
- వందల కోట్ల విలువైన రాష్ట్ర సంపదను అప్పనంగా కట్టబెడుతున్న జగన్
- వైకాపా పాలనలో రోడ్లన్నీ అత్యంత అధ్వానంగా మారాయి
- పేదలను పేదలుగా ఉంచాలన్నదే జగన్ దురాలోచన
- మంగళగిరి నియోజకవర్గంలో చైతన్యయాత్రలో పాల్గొన్న ప్రత్తిపాటి



**మంగళగిరి(చైతన్యరథం):** రాష్ట్ర సంపదను అమూల్‌కు దోచిపెడుతూ సీఎం జగన్ క్విడ్‌ప్రోకోకు పాల్పడుతున్నారని మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపించారు. వందల కోట్ల విలువైన రాష్ట్ర సంపదను అప్పనంగా కట్టబెడుతున్నారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు జిల్లా మంగళగిరి నియోజక వర్గం దుగ్గిరాలలో జరిగిన తెదేపా భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్యరథ యాత్రలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. బస్సు యాత్రలో భాగంగా దుగ్గిరాలలో అధ్వానంగా తయారైన రహదారుల వద్ద సెల్ఫీ ఛాలెంజ్ నిర్వహించారు. స్థానిక చర్చిలో ప్రార్థనలు నిర్వహించి ఏకలవ్యుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దుగ్గిరాల పసుపు మార్కెట్ యార్డులో రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర సంపదను అమూల్‌కు దోచిపెడుతున్నారని... విజ య డెయిరీని అభివృద్ధి చేసే ఉద్దేశం ఈ ముఖ్య మంత్రికి లేదన్నారు. తెలుగుజాతి నిర్మించు కున్న డెయిరీలను వదిలేసి గుజరాత్‌కు చెందిన అమూల్ ను ఎందుకు తీసుకొచ్చారో చెప్పాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు. తన కేసుల మాఫీకి గుజరాత్ వాళ్ల తోడ్పాటు అందిస్తారనే స్వార్థంతో జగన్ అమూల్‌కు పెద్దపీట వేస్తున్నారన్న విషయం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. మోదీ, అమిత్ షా వద్ద పరపతి కోసం అమూల్ డెయిరీని మధ్యవర్తిగా పెట్టుకున్నట్లు కనిపిస్తుందన్నారు. జగన్ తన ప్రసంగాల్లో పేదలు, పెత్తందార్లు అంటూ కొత్త పల్లవి అందుకున్నారని... దేశంలోనే ధనిక ముఖ్య మంత్రి జగన్‌రెడ్డి.. ఆయన్ను మించిన పెత్తందారు ఎవరని ప్రత్తిపాటి ప్రశ్నించారు. పేదలను పేదలుగా ఉంచాలన్నదే జగన్ దురాలోచన అని పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వంలో రహదారులకు మరమ్మతులు చేయకపోవడంతో అత్యంత అధ్వానంగా తయారయ్యాయని.. గోతుల రోడ్లతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. రాష్ట్ర వ్యాప్తంగా పల్లె రోడ్లన్నీ అధ్వానస్థితికి చేరుకున్నా యని ప్రత్తిపాటి తెలిపారు. వైకాపా నాలుగేళ్ల పాలన లో ప్రజలంతా నరకాన్ని చూశారని.. మరో పది నెలలు ఆగితే ప్రజల కష్టాలు తొలగిపోతాయని ప్రతి _పాటి తెలిపారు. కష్టాల్లో ఉన్న ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇచ్చేందుకు చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించారని తెలిపారు.

## వెంకాయమ్మను పరామర్శించిన ఎమ్మెల్యే గొట్టిపాటి



**ఒంగోలు (చైతన్యరథం):** రైతు భరోసా కేంద్రానికి అడ్డుగా ఉందనే నెపంతో బలహీన వర్గాలకు చెందిన తిరుపతి వెంకాయమ్మకు చెందిన ఇల్లు, ప్రహారి, గడ్డివాము కూల్చిన ఘటనలో తీవ్ర మన స్థాపానికి గురై అద్దంకి పోలీస్ స్టేషన్ ఆవరణలో పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఒంగోలులోని రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వెం.కాయమ్మను ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పరామర్శించారు, వైద్యులను అడిగి ఆరోగ్య పరిస్తితి గురించి ఆరా తీశారు, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంకాయమ్మ భర్త తిరుపతి శ్రీనివాసరావు వారి ఇరువురు కుమార్తె లు ఎమ్మెల్యే ఎదుట బోరున విలపిస్తూ... వైకాపా గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ గత కొద్దిరోజులుగా రేకుల ఇల్లు , ప్రహరీ, గడ్డివాము, రైతుభరోసా కేంద్రానికి అడ్డుగా ఉందని తొలగించాల్సిందేనని పట్టుబడ్డారని ఎంత బ్రతిమిలాడినా ఒప్పుకోలేదని తొలగించకపోతే కేసులు నమోదు చేయిస్తామని భయబ్రాంతులకు గురిచేశారని చేసేది లేక స్థానిక అద్దంకి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడానికి వెళ్ళడం జరిగిందని పోలీసులు ఫిర్యాదు తీసుకోకుండా గ్రామంలోని అధికార పార్టీ నేతల ఒత్తిడికి లోబడి మమ్మల్ని స్టేషన్లో కూర్చుబెట్టి ఇబ్బందులు గురిచేశారని, ఇటు ఆస్తులు కోల్పో యి న్యాయం చేయాల్సిన పోలీసు అధికారులు మాపై జులుం ప్రదర్శించడంతో మనస్తాపానికి గురై స్టేషన్ ఆవరణలో వెంకాయమ్మ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని ఎమ్మెల్యే ఎదుట కన్నీరు మున్నీరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వైకాపా ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి దళితులపై వేధింపులు, హత్యలు నిత్యకృత్యంమయ్యాయని, దళితుల ఓట్లతో గద్దెనెక్కిన జగన్ రెడ్డి, అదే దళితులపై దమనకాండ చేస్తున్నాడు. వేలాది మంది దళితులపై దాడులు చేశాడు. సామాన్యుడి నుండి శాసన సభ్యులు వరకు ప్రశ్నించిన ప్రతి దళితులపైన దాడులకు తెగబడ్డారు. చీరాలలో కిరణ్, డాక్టర్ సుధాకర్, ఒక అనిత రాణి, ఒక అచ్చెన్న ఇలా ఎంతోమంది ప్రాణాలు కోల్పోయా రని, ప్రభుత్వ అధికారులు అధికారపార్టీ నేతల మెప్పుకోసం పనిచేయడం మానుకోవాలని హితవు పలికారు, ఇటీవల అద్దంకిలో పలువురి పోలీ సుల పనితీరు సక్రమంగా లేదని బాధితులకు అండగా ఉండాల్సిన అధికారులు ఇలా చేయడం సిగ్గుచేటని అన్నారు, వైకాపా వ్యవస్థలను అడ్డం పెట్టుకొని దుష్ట రాజకీయాలకు తెరలేపిందని, వెంకాయమ్మ కుటుంబ సభ్యులకు న్యాయం జరగకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేసేందుకు వెనుకాడబోమని ఎమ్మెల్యే హెచ్చరించారు.

## మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ నాయుకులు, కార్యకర్తలదే!

- మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య



**నందిగామ (చైతన్యరథం) :** మహానాడు వేదికగా టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలు, నాయకులపై ఉందని నియోజకవర్గ టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వ్యాఖ్యానించారు. బుధవారం నందిగామ టౌన్ ఏడవ వార్డు కొత్త బస్టాండ్ నందు చేపట్టిన "భవిష్యత్తు గ్యారంటీ" కార్యక్రమంలో భాగంగా పట్టణ టీడీపీ కౌన్సిలర్లు, టీడీపీ మహిళ నేతలతో కలిసి మినీ మేనిఫెస్టో అంశాలతో రూపొందించిన కరప్రతాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రూరల్ ప్రాంతాల్లోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామన్నారు. తల్లికి వందనం పేరిట ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి రూ.15000 చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల మహిళలకు నెలకి 1500 రూపాయలు ఆర్థిక లబ్ధి చేకూర్చుతామన్నారు. సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు పూర్తిగా ఉచితంగా అందిస్తామన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న వైసీపీ అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడాల్సిన అవసరం ఉందన్నారు. టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని కోరారు.

చైతన్యరథం

# రాష్ట్రంలో ముస్లింలను దగా చేసిన జగన్‌రెడ్డి

- రాష్ట్రంలో మైనార్టీల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది
- దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ముస్లింలపై దాడులు, దౌర్జన్యాలు
- మచిలీపట్నంలో నిర్వహించిన కృష్ణాజిల్లా ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశంలో వర్లకుమార్ రాజా



**పామర్రు(చైతన్యరథం):** జగన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో ముస్లిం మైనార్టీలపై దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలు తప్ప ఏమీ లేదు. స్వతంత్ర భారత దేశంలో ఎక్కడా ఎదుర్కోనంత గడ్డు పరిస్థితులు రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలు ఎదుర్కొంటున్నారని పామర్రు నియోజకవర్గ ఇంఛార్జి వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. మచిలీపట్నంలో నిర్వహించిన కృష్ణా జిల్లా ముస్లిం మైనార్టీ నేతల ఆత్మీయ సమా వేశంలో పాల్గొన్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ముస్లింలపై వేధింపులు తీవ్రమయ్యాయి. కర్నూలు జిల్లా నంద్యాలలో అధికార పార్టీ నాయకుల వేధింపులతో అబ్దుల్ సలాం తన భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకు న్నారు. రాష్ట్రంలో పథకాలు రద్దు చేశారు, నిధులు మళ్లించారు. అభివృద్ధి దూరం చేశారు. చివరికి మాన ప్రాణాలకు కూడా రక్షణ లేని పరిస్థితి కల్పించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ముస్లిం మైనార్టీలు స్వేచ్ఛగా జీవించే రోజులు రావాలంటే తిరిగి చంద్రబాబు నాయుడు అధికారం లోకి రావాల్సిందే. తెలుగుదేశం పార్టీని గెలిపించు కుందాం.. రాష్ట్రాన్ని పునర్నిర్మించు కుందాం. మన హక్కుల్ని కాపాడుకుందా మని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పొలిట్‌బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర, శాసన మండలి మాజీ ఛైర్మన్ ఎం.ఎ. షరీఫ్, సయ్యద్ రజాక్, నాగుల్ మీరా, మాజీ ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మడివరంలో ఈనెల10న చేపట్టనున్న చైతన్య రథయాత్రను విజయవంతం చేయండి

- రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు, ముమ్మడివరం ఇన్‌చార్జి దాట్ల సుబ్బరాజు పిలుపు



**ముమ్మడివరం(చైతన్యరథం) :** ఈ నెల 10వ తేదిన ముమ్మిడివరం నియోజకవర్గంలో జరగభోవు భవిష్య త్తుకు గ్యారెంటి చైతన్యరధయాత్రను విజయ వంతం చేయాలనీ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు , ముమ్మిడివరం నియోజకవర్గ ఇన్ ఛార్జ్ దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) పిలుపునిచ్చారు. బుధవారం మురమళ్ళ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమన్వయ కమిటీ సమావేశానికి అయన అద్యక్షత వహించి ప్రసంగించారు. ఈ నెల 10వ తేది మద్యాహ్నం 2:00 గంటలకు తాళ్ళరేవు మండలం ఇంజరం గ్రామలో వెంకటేశ్వరస్వామి గుడి వద్ద నుండి రధ యాత్ర ప్రారంభమయి అదే గ్రామంలోని (ఇంజరం) కూలిన వంతెనను పరిశీలించి అనంతరం 03:00 గంటలకు ఎదుర్లంక వారధివద్ద ఉన్న అంబేద్కర్, జీఎంసీ బాలయోగి శిలా విగ్రహాలకు పూలమాలలను వేసి 03:30 నిమిషాలకి గత ప్రభుత్వంలో పశువుల్లంక-సలాదివారి పాలెం గ్రామా ల మద్య సుమారు 35 కోట్లతో నిర్మించిన వారధి వద్ద,ముమ్మిడివరం నగర పంచాయతిలోని అన్న క్యాంటీన్, నగర పంచాయతీ భవనం,సబ్ స్టేషన్ వద్ద సేల్ఫీ ఛాలెంజ్ చేసిన అనంతరం సాయంత్రం 05:00 గంటలకు ముమ్మిడివరం శ్రీ కృష్ణ దేవరాయ కాపు కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మినీ మేనిఫెస్టో,గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్ర మాల మీద అవగాహన సదస్సు నిర్వహిస్తారు. ఈ సమావేశానికి కార్యకర్తలు,అభిమానులు వేలాదిగా తరలి రావాలి అని పిలుపునిచ్చారు.

## బీసీ జనార్ధన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన లోకేష్



**కొవ్వూరు(చైతన్యరథం):** కొవ్వూరు నియోజకవర్గం యువగళం పాదయాత్రలో భాగంగా బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నారా లోకేష్, బీసీ జనార్దన్ రెడ్డికి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అన్న ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సంతో షంగా ఉండాలని నారా లోకేష్ కోరారు. అనంతరం యువగళం పాదయాత్ర 1900 కిలో మీటర్లు పూర్తి చేసుకొని పైలాన్ ప్రారంభించి, నారా లోకేష్‌తో అడుగులో అడుగు వేస్తూ నెల్లూరు, ఒంగోలు పార్లమెంట్ కోఆర్డినేటర్, బనగానపల్లె మాజీ శాసనసభ్యులు బీసీ జనార్దన్ రెడ్డి ముందుకు సాగారు.

# విశాఖలో నిత్యకృత్యమైన అగ్ని ప్రమాదాలు

- మామూళ్ల మత్తులో జోగుతున్న పరిశ్రమల శాఖ మంత్రి
- కేసుల మాఫీ కోసమే జగన్ ఢిల్లీ యాత్రలు
- వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డ టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న



**విశాఖ(చైతన్యరథం):** ఉమ్మడి విశాఖ జిల్లాలో తరచూ జరుగుతున్న అగ్ని ప్రమాదాలపై ఫార్మా కంపెనీల ప్రమాదాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని టీడీపీ ఉత్తరాంధ్ర ఇన్ ఛార్జ్, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు విశాఖలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఫార్మా కంపెనీలతో నెలనెలా మామూళ్ల ఒప్పందం పెట్టుకుని ప్రభుత్వంలోని పెద్దలు ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారని, ప్రమాదానికి గురైన సాహితీ కంపెనీకి సీలు వేశారే గాని యజమానులపై ఇప్పటి వరకు చర్యలు ఎందుకు తీసుకోలేదో చెప్పాలన్నారు. భద్రతా ప్రమాణాలను పూర్తిగా పాటించాల్సిన బాధ్యత కంపెనీలపై ఉందని, పరిశ్రమలశాఖ మంత్రి అమర్‌నాథ్ ప్రమాద ఘటనపై ఎందకు స్పందించడం లేదని ప్రశ్నించారు. సాహితీ కంపెనీతో మీకు ఉన్న ముడుపుల ఒప్పందం ఏంటో చెప్పాలన్నారు. సాహితి ఫార్మా కంపెని ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, మృతుల కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం అందించాలన్నారు. ఫార్మా ప్రమాదంలో గాయపడ్డవారిని జీవితాంతం ఆదుకోవాల న్నారు. జగన్ తనపై ఉన్న కేసుల మాఫీ కోసమే ఢిల్లీ యాత్రలు చేపట్టారని, కేసుల నుంచి బయట పడాలనే చేసే ప్రయ త్నాలే తప్పా రాష్ట్ర ప్రయోజనాల కోసం కాదన్నారు. ఏపిలో ఇసుక, మద్యం లావాదేవీల్లో యు.పి.ఐ చెల్లింపులు ఎందుకు అమలు చేయడం లేదని బుద్దావెంకన్న ప్రశ్నించారు. రాష్ట్రంలో జరుగుతున్న అధికార పార్టీ నేతల దోపి డీపై సీబీఐ విచారణ జరిపించాలని, లెక్కకు మించి ఆస్తులు కూడబెట్టిన వారికి వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అర్హత కల్పించకూడదని బుద్దా వెంకన్న కోరారు.

బలమైన శక్తులుగా ఎదుగుతున్న..

# దళిత బిడ్డలను కులం పేరుతో దూషించడం దారుణం

- పంచ్ ప్రభాకర్‌రెడ్డిపై మండిపడ్డ దళిత సంఘాలు
- జగన్, ప్రభాకర్ చిత్రపటాలను దగ్ధం చేసిన ఎస్సీ సెల్ నాయకులు
- సంఘీభావం తెలిపిన చదలవాడ



**నరసరావుపేట(చైతన్యరథం):** బలమైన శక్తులుగా ఎదుగుతున్న దళిత బిడ్డలు వర్ల రామయ్య, మహాసేన రాజేష్‌లను కులం పేరుతో దూషించి, అగ్రవర్ణ అధిపత్యాన్ని చాటుకోవడాన్ని తప్పు పట్టారని నరసరావుపేట టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. నరసరావు పేట పట్టణంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, టీడీపీ అధికార ప్రతినిధి మహాసేన రాజేష్‌ల పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, ప్రభాకర్ రెడ్డిని ప్రోత్సహించిన జగన్ మోహన్ రెడ్డి చిత్రపటాలను దగ్ధం చేశారు. దళిత ద్రోహి జగన్ రెడ్డి దిగిపోవాలంటూ నినాదాలు చేస్తూ పంచ్ ప్రభాకర్ రెడ్డి దళితులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దళిత నాయకుల నిరసనకు నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు సంఘీభావం తెలిపి నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. **ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ..** దళిత ద్రోహులు జగన్మోహన్ రెడ్డి,పంచ్ ప్రభాకర్ రెడ్డి రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,కాపు, మైనార్టీలను కులం పేరుతో దూషించడం దుర్మార్గమన్నారు. పంచ్ ప్రభాకర్ రెడ్డి అమెరికాలో ఉన్న సంస్కారహీనుడని రాజ్యాంగ బద్ధమైన పదవుల్లో ఉన్న వ్యక్తులను దూషించి,వారికి కులాలను ఆపాదించిన నీచుడని మండిపడ్డారు. బలమైన శక్తులుగా ఎదుగుతున్న దళిత బిడ్డలు వర్ల రామయ్య, మహాసేన రాజేష్‌లను కులం పేరుతో దూషించి అగ్రవర్ణ అధిపత్యాన్ని చాటుకోవడాన్ని తప్పు పట్టారు. ప్రభాకర్ నేర ప్రవృత్తి కలిగినవాడని అమెరికాలో అతని పై అనేక కేసులు ఉన్నాయని నేరస్తులందరినీ వైసీపీ పార్టీ పదవులు ఇచ్చి ప్రోత్సహిస్తుందని మండిపడ్డారు.పంచ్ ప్రభాకర్ పద్ధతి మార్చుకోకపోతే దేహశుద్ధి చేస్తామని చదలవాడ హెచ్చరించారు.

**పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాయకుడు సాతులూరి కుమార్ మాట్లాడుతూ..**జగన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు దళితులు మేనమామలని చెప్పి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చాక 27 దళిత పథకాలను రద్దు చేసి ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి ఎస్సీల ఆర్థికాభివృద్ధిని కుంటుపరిచారన్నారు.జగన్ పాలనలో దళితుల పై దాడులు,దళిత మహిళల పై అత్యాచారాలు, దళితులను చంపి డోర్ డెలివరీలు నిత్య కృత్యాలయాయని ఆవేదన వ్యక్తం చేశారు.వైసీపీ ఎన్నారై వింగ్ ప్రెసిడెంట్ పంచ్ ప్రభాకర్ రెడ్డి టీడీపీ పొలిట్ బ్యూరో వర్ల రామయ్యను,మహాసేన రాజేష్‌ను కులం పేరుతో దూషించమని జగన్మోహన్ రెడ్డి ప్రోత్సహిస్తున్నాడన్నారు. పంచ్ ప్రభాకర్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి చెప్పాడని దళితుల గురించి రెచ్చిపోయి మాట్లాడితే మా పల్లెల్లో పశు చర్మం వలచినట్టు నీ చర్మం వలసి బుద్ధి చెప్తామని హెచ్చరించారు.

**జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్ మాట్లాడుతూ..** దేశంలోనే దళితుల పై దాడుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని ఆవేదన చెందారు.13 జిల్లాల్లో నిత్యం ఏదో ఒక మూల దళితుల పై దాడులు జరుగుతూనే ఉన్నాయని గుర్తు చేశారు.

అనంతపురం జిల్లాలో దళిత పోలీస్ అధికారి పై ఒత్తిడి పెంచి ఆత్మహత్య చేసుకునేలా చేశారని మండిపడ్డారు.దళిత శాసన సభ్యుడైన బాల వీరాంజనేయ స్వామి పై అసెంబ్లీలో దాడి చేశారని దళితులకు ఎక్కడ రక్షణ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి పంచ్ ప్రభాకర్ రెడ్డి పద్ధతి మార్చుకోకపోతే ప్రజాక్షేత్రంలో దేహశుద్ధి చేస్తామని కొట్టా కిరణ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుంపటి రవి,జి.పి కుమార్, చింతిరాల బాలు,గిద్దల వెంక టేశ్వర్లు,పెరికాల రాయప్ప, మతంగి బంగారం, కొర్నెపాటి మధు,కొండెపోగు సునీల్, కొండా వీరయ్య,జరుగుమల్లి చెన్నయ్య,మద్దుమాల రవి, శానం శ్రీనివాసరావు,బడుగు జాకబ్ రాజు, గొట్టిపాటి బాబురావు,రాయి సుబ్బారావు, అడపా రాజు, ఏసు బాబు, మేళం దాస్,వడియాల పోతురాజు,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబును విమర్శించే స్థాయి నీది కాదు

- ఖబర్దార్.. నోరు అదుపులో పెట్టుకో... వైసీపీ ఎమ్మెల్యే తిప్పే స్వామికి టీడీపీ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి హెచ్చరిక



**మడకశిర (చైతన్యరథం) :** టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడును విమర్శించే స్థాయి వైసీపీ ఎమ్మెల్యే తిప్పే స్వామికి లేదని, టీడీపీ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి హెచ్చరించారు. ఈ మేరకు మడకశిరలో నిర్వహించిన మీడియా సమావేశంలో గుండుమల మాట్లాడుతూ... టీడీపీ హయాంలో ప్రజలందరికి సంక్షేమ ఫలాలు అందించామని, కానీ నేడు అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. శిరా నుండి కోడికొండ చెక్‌పోస్టు వరకు జాతీయ రహదారి నిర్మించిన ఘనత చంద్రబాబుదేనన్నారు. మడకశిర నియోజకవర్గం లో మూడు గురుకుల పాఠశాలల తోపాటు, మరో మూడు గురుకుల జూనియర్ కాలేజీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలనే లక్ష్యంతో వోల్టేజ్ సమస్యకు రూ.100 కోట్లతో హెచ్ వి డి ఎస్ పథకం ద్వారా వేల సంఖ్యలో ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. టీడీపీ హయాంలో రూ.30,40 కోట్లతో ముఖ్యమంత్రి సహాయనిధి డబ్బులను తెచ్చి బాధితులకు ఇచ్చి అండగా నిలిచిన గొప్ప వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు అని అటువంటి నాయకుడిపై విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. రూ.40 కోట్లతో పట్టణంలోని రోడ్డు విస్తరణ పనులు 80శాతం పూర్తి చేసిన ఘనత మా ప్రభుత్వానిదేనని, మిగిలిన 20% శాతం పనులు చేపట్టలేని దద్దమ్మ ప్రభుత్వం మీది కాదా? అని నిలదీశారు. నాలుగేళ్లలో ఏం చేశామో చెప్పుకునేందుకు కూడా భయపడే మీరా మా గురించి మాట్లాడేది అని ప్రశ్నించారు. మున్సిపల్ చైర్మన్లు చేస్తానని లక్షలాది రూపాయలు వసూళ్లు చేయడమే కాకుండా జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, కౌన్సిలర్లుల బీఫామ్‌లు కూడా డబ్బులకు అమ్ముకున్న నీచ చరిత్ర ఎమ్మెల్యే తిప్పే స్వామిదని మండిపడ్డారు. అభివృద్ధిని గాలి కొదిలేసి ఇష్ట మొచ్చినట్లు మాపై అరోపణలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని మాజీ ఎమ్మెల్సీ తెప్పేస్వామి హెచ్చరించారు.

## భవిష్యత్తు గ్యారెంటీ చైతన్య రథయాత్రలో పాల్గొన్న జ్యోతుల నెహ్రూ

**పెద్దాపురం (చైతన్యరథం):** పెద్దాపురం నియోజకవర్గంలో మాజీ మంత్రి పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప ఆధ్వ ర్యంలో తెలుగుదేశం పార్టీ భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా పాల్గొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. రాష్ట్ర భవిష్యత్తుకు బంగారు బాట వేయాలంటే రేపు రాబోవు ఎన్నిక ల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, కాకినాడ రూరల్ నియోజకవర్గ నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి పెంకె శ్రీనివాస బాబా, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాస్ రాష్ట్ర టిడిపి కార్యదర్శి మోకా ఆనంద్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రాంతీయం

చైతన్యరథం

# ఉత్తిత్తి బటన్ నొక్కుడు ఇంకా ఎంతకాలం జగన్‌రెడ్డీ?

▼ సీఎం జగన్‌పై మండిపడ్డ మాజీ మంత్రి పరిటాల సునీత



**అనంతపురం (చైతన్యరథం) :** ముఖ్యమంత్రి జగన్ రెడ్డిపై టీడీపీ మాజీ మంత్రి పరిటాల సునీత మండిపడ్డారు. గతంలో చెన్నేకొత్తపల్లిలో సీఎం జగన్ బటన్ నొక్కారని ఇంత వరకు రైతుల ఖాతాల్లో పంట నష్ట పరిహారం డబ్బులు పడలేదన్నారు. ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ అందని రైతులు మళ్లీ అప్లై చేసుకోమని అధికారులు చెప్పారని, దరఖాస్తు చేసుకున్నా ఒక్క రూపాయి కూడా పడలేదని సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం బత్తాయి పంటకే పరిహారం ఇస్తున్నారని, మిగతా పంటలకు ఇవ్వడం లేదని విమర్శించారు. అనంతపురం జిల్లాలో అత్యధికంగా వేరుశనగ, కంది సాగు అవుతుందని, చాలా మంది రైతులకు నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. ఏ మొహం పెట్టుకుని జగన్ అనంతపురం జిల్లాకు వస్తున్నారని పరిటాల సునీత మండిపడ్డారు. చాలా మంది చిని రైతులకు నాలుగైదు లక్షలు పద్దాయని, కానీ అధికారులు రెడ్ మార్క్ పెట్టారన్నారు. టమోటా సాగుకు ఎకరాకు లక్ష రూపాయలు ఖర్చు అవుతుందని, కానీ వర్షాలకు నష్టపోయిన టమోటా రైతులకు ఎకరాకు రూ. 120 ఇచ్చారని విమర్శించారు. చంద్రబాబు సీఎంగా ఉన్నపుడు కరువు ప్రాంతంగా ప్రకటించి పంట నష్ట పరిహారంతో పాటు వ్యవసాయ పనిముట్లు యంత్రాలు ఇచ్చారని పరిటాల సునీత గుర్తు చేశారు. చంద్రబాబు ప్రభుత్వమే రైతులకు రుణ మాఫీ చేసిందని, జగన్ పాలనలో రైతులకు ఎలాంటి న్యాయం జరగడం లేదని పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు.

---

# మైనార్టీలంతా చంద్రబాబుకు అండగా నిలవాలి

- ▲ ముస్లిం పట్ల కిరాతంగా వ్యవహరించిన వైసీపీ నాయకులను అల్లా క్షమించడు
- ▲ మాజీ శాసనమండలి ఛైర్మన్ ఎం.ఏ షరీఫ్ మండిపాటు
- ▲ మచిలీపట్నంలో కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో మైనార్టీల ఆత్మీయ సదస్సు



**మచిలీపట్నం (చైతన్యరథం) :** మైనార్టీలంతా టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుకు అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందని మాజీ శాసన మండలి ఛైర్మన్ ఏం.ఏ షరీఫ్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చాక మైనార్టీలపై దాడులు పెరిగిపోయాయని, మైనార్టీల పట్ల కిరాతకంగా వ్యవహరించిన వైసీపీ నాయకులను అల్లా క్షమించడని అన్నారు. బుధవారం మచిలీపట్నంలో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సదస్సులో షరీఫ్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... 40ఏళ్లగా చంద్రబాబు మైనార్టీలకు అండగా ఉంటూ కార్పొరేషన్లు, మహిళలకు చేయూత పథకాలను అందించారని, వైసీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం మైనార్టీలపై హత్యలు, అత్యాచారాలకు పాల్పడుతూ అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. మొదటి నుంచి ముస్లింకు అండగా ఉన్న పార్టీ టీడీపీ అని... ఉర్దూను రెండో భాషగా ప్రకటించిన ఘనత టీడీపీదేనన్నారు. మైనార్టీలకు చంద్రబాబు ఎలాంటి నిబంధనలు లేకుండా అందరికి పథకాలు ఇచ్చారని, ఇప్పుడు కొత్త కొత్త నిబంధనలను తీసుకొచ్చి ఎటువంటి ప్రయోజనం లేకుండా చేస్తున్నారని ధ్వజమెత్తారు. 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎలాంటి నిబంధనలు లేకుండా దుల్హన్ ఇచ్చే కార్యక్రమం చేపడతామన్నారు. రంజాన్ తోఫా, సంక్రాంతి కానుక వంటి పథకాలను కొనసాగిస్తామన్నారు. టీడీపీ హయాంలో 316 దర్గాలకు ఆర్థికసాయం చేయడంతో పాటు... దాదాపు 65 ఈద్గాలు, 164 ముస్లిం ప్రార్థనా మందిరాలకు ఆర్థికసాయం చేయడం జరిగిందన్నారు.

**జగన్మోహన్ రెడ్డికి మైనారిటీల సత్తా ఏంటో చూపిద్దాం : కొల్లు రవీంద్ర**

మైనార్టీ ఓట్లతో గద్దెనెక్కిన జగన్మోహన్ రెడ్డి అ మైనారిటీలపై కక్ష సాధిస్తూ, హత్యలు చేస్తూ, ఆస్తులు ధ్వంసం చేస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి మైనార్టీల సత్తా ఎంటో చూపిద్దామని కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు మీ సహనాన్ని చూశారు.. ఇప్పుడు మీ ఆగ్రహాన్ని చూపించి ఈ రాష్ట్రాన్నే కాపాడాల్సిన భాద్యత మైనార్టీలు తీసుకోవాలన్నారు. గత నాలుగు సంత్సరాలుగా వైసీపీ ప్రభుత్వం మైనార్టీలను అన్ని విధాలుగా అణిచివేతకు గురిచేసిందని, రాష్ట్రంలో మైనార్టీలకు అండగా టీడీపీ ఎప్పుడూ అండగా ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వం అసత్యమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన అనంతరం మైనార్టీలకు ధోఖా ఇచ్చిందన్నారు. వైసీపీ ప్రభుత్వ రాక్షసత్వాన్ని భరించలేక కుటుంబంతో సహా నంద్యాలలో మైనార్టీ సోదరులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అయ్యిన ప్పటికీ ఈ ప్రబుత్వానికి కనీసం సోయలేకపోవడం బాధాకరమన్నారు. టీడీపీ హయాంలో అమలు చేసిన మైనారిటీ సంక్షేమ అభివృద్ధి పథకాలు అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం వాటిని అమలుచేయకుండా రద్దు చేసి ముస్లింలను దగా చేసిందన్నారు. టీడీపీ హయాంలో ఒక్క మైనార్టీపై కూడా దాడి జరగకుండా శాంతి భద్రతలను కాపాడటం జరిగిందని, అందుకే ఈ ప్రభుత్వాన్ని మైనారిటీలంతా ఏకమై వచ్చే ఎన్నికలల్లో రాష్ట్రము నుండి ప్రాలద్రోలాలని కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు.

**మైనార్టీ ఓట్లతో గద్దెనెక్కిన జగన్...** ఎన్నికలు అయ్యాక మైనార్టీలపై దాడులకు తెగబడుతూ నరకం చూపిస్తున్నారని టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మౌలానా ముస్తక్ అహమ్మద్ వ్యాఖ్యానించారు. ముస్లిం సోదరులు వచ్చే ఎన్నికల్లో ప్రాణ త్యాగానికైనా సిద్ధంగా ఉన్నారని, ఎట్టి పరిస్థితుల్లో జగన్ కు ఓట్లు వేయరని అన్నారు.

ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్‌కు ప్రజలు రెండో చాన్స్ ఇవ్వబోరని, ఇదే చివరి అవకాశం అని మాజీ హౌసింగ్‌బోర్డు మాజీ చైర్మన్ నాగుల్‌మీరా తెలిపారు. ముస్లింలు అల్లాకు తప్ప మరెవరికి భయపడరని, జగన్‌కు ఓటమి భయం పట్టుకోవటం వల్లే చంద్రబాబు, లోకేశ్ సభలను అడ్డుకుంటున్నాడన్నారు. చంద్రబాబు ధనబలం ఉన్న వ్యక్తికాదు, జనబలం ఉన్న వ్యక్తని నాగుల్ మీరా వ్యాఖ్యానించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖాజా, ప్రధాన కార్యదర్శి షైక్ బాజీ, రాష్ట్ర దూదేకుల సాధికార కన్వీనర్ సుభాన్ , కదిరి మాజీ ఏమ్మెల్యే అత్తర్ చాంద్ బాషా, మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, మాజీ ఎమ్మెల్యేలు బోడె ప్రసాద్, రావి వెంకటేశ్వ రావు , పెడన ఇంచార్జి కాగిత కృష్ణ ప్రసాద్, పామర్రు ఇంచార్జి వర్ల కుమార్ రాజా, రాష్ట్ర సూర్య బలిజ సాధికార కన్వీనర్ రాళ్ల కొట్టు రాము, మైనారిటీ బందర్ అధ్యక్షులు ఫిరోజ్, మాజీ రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు హషీమ్ బైగ్, మైనారిటీ నాయకులూ బాజాని, పార్టీ పట్టన అధ్యక్షులు ఎండి ఇలియాస్, షైక్ ఫిరోజ్, మాజీ చైర్మన్ బాబా ప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యం, మాజీ జడ్పీటీసీ లంకె నారాయణ ప్రసాద్, కార్పొరేటర్లు సమతా కీర్తి, దేవరపల్లి అనిత, దిద్దకుంట సుధాకర్, అన్నం ఆనంద్, మరియు పార్టీ నాయకులూ, కార్యకర్తలు పాల్గొన్నారు.



చైతన్యరథం

# ఆస్ట్రేలియాలో ఎన్టీఆర్‌కు అరుదైన గౌరవం

- విక్టోరియా పార్లమెంట్‌లో ఆ రాష్ట్ర ప్రీమియర్ గుర్తింపును ఇస్తూ ప్రత్యేక లేక విడుదల -

ఆస్ట్రేలియా (చైతన్యరథం): ఇటీవల నందమూరి కుటుంబ సభ్యుల సమక్షంలో మెలబోర్న్ రాష్ట్రంలో ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు అక్కడి ప్రవాస భారతీయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెలబోర్న్‌లోని విక్టోరియా పార్లమెంట్‌లో ఆ రాష్ట్ర పార్లమెంట్ ప్రతినిధుల సమక్షంలో ఎన్టీఆర్‌కు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి కొనసాగింపుగా రాష్ట్ర ప్రీమియర్ (ముఖ్యమంత్రి) డానియల్ ఆండ్రూస్ ప్రత్యేకంగా తెలుగువారి గొప్పతనం, ఎన్టీఆర్ విశిష్టత, ఆయన సాధించిన విజయాలను ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ ప్రత్యేక లేఖ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారతదేశ చరిత్రపై ఎన్టీఆర్ ప్రభావం చాలా ముఖ్యమైనదని, తెలుగు సంస్కృతి, సంప్రదాయం,


The Hon Daniel Andrews MP

MESSAGE FROM THE PREMIER

On the centenary celebrations of the birth of Nandamuri Taraka Rama Rao (NTR), I extend my best wishes to Victorians of Indian heritage – particularly the many Telugu speakers who call our state home.

NTR's impact on India's history was deeply significant, and his dedication to the preservation of Telugu culture, traditions and language remains admirable to this day.

He broke new ground, both in film and politics. At a time in life when many would cast their thoughts towards retirement, NTR instead set out on a new path: campaigning for the Telugu people.

His enduring legacy is one of empowerment, unity and pride. Today, Telugu is spoken by some 96 million people across the globe – making it the 14th most spoken native language in the world.

His advocacy was remarkable, as was his love for and service to Telugu people.

As we reflect on NTR's life and many achievements, we also thank Victoria's Indian community for everything you do to make our state a stronger, fairer, better place.

The Hon Daniel Andrews MP
Premier of Victoria

భాషా పరిరక్షణకు ఆయన చేసిన కృషిని డానియల్ అభినందించారు. సినిమాతో పాటు రాజకీయాల్లోనూ రాణించిన ఆయన.. తెలుగు ప్రజల అభ్యున్నతికి పాటుపడ్డారని అన్నారు. తెలుగు ప్రజల పట్ల అయనకున్న ప్రేమ తెలుగు జాతీ కీర్తిని ప్రపంచానికి చాటారని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా 96 మిలియన్ల మంది ప్రజలు తెలుగు మాట్లాడుతున్నారంటే అందుకు ఎన్టీఆర్ చూపించిన చొరవే కారణమన్నారు. ప్రస్తుతం అస్ట్రేలియాను మెరుగైన ప్రదేశంగా తీర్చిదిద్దడానికి ఇక్కడి తెలుగువారు ఎంతో పాటుపడుతున్నారని, అందుకు తాము ప్రవాసభారతీయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని డానియల్ ఆండ్రూస్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్ ఆర్ ఐలు పాల్గొన్నారు.

# ఛార్లెట్‌లో పరిటాల శ్రీరామ్ ప్రసంగం.. అద్భుత స్పందన...



ఛార్లెట్‌లో (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ యువనాయకుడు పరిటాల శ్రీరామ్ పర్యటనను పురస్కరించుకుని నార్త్ కరోలినా రాష్ట్రంలోని ఛార్లెట్‌లో ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి ఎన్నారై టీడిపి అభిమానులు, పరిటాల అభిమానులు పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ చేసిన ఉత్తేజకరమైన ప్రసంగం అందరినీ ఉత్సాహపరిచింది. అంధ్రప్రదేశ్‌లో వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి పాలన వల్ల రాష్ట్ర ప్రగతి బాగా దెబ్బతిందని అధికార పార్టీ నాయకుల అక్రమాలతో ఎంతోమంది ఇబ్బంది పడుతున్నారని జరగనున్న ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ గెలుపునకు ఎన్నారైలు గట్టిగా ప్రయత్నించాలని పరిటాల శ్రీరామ్ తన ప్రసంగంలో పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉన్నప్పుడు చేసిన సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించిన ఇంజనీరింగ్ కాలేజీలు, ఐటీ కంపెనీలు రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రజల జీవన ప్రమాణాలను పెంచడమే కాకుండా ఎంతో మంది ఎన్‌అర్‌ఐ లుగా స్థిరపడడానికి దోహదం చేశాయని చెబుతూ, వచ్చే ఎన్నికల్లో మరోసారి చంద్రబాబు అధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసేలా ఎన్నారైలంతా ప్రచారాన్ని ఉధృతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని పురుషోత్తమ చౌదరి గూడె, రవి నాయుడు, సచ్చింద్ర ఆవులపాటి, వెంకట్ సూర్యదేవర, మహేష్ సూరపనేని, నాగ పంచుమర్తి, కృష్ణ మెడమనూరి, నరసింహ, పురుషోత్తమ, వెంకట్ మాలపాటి, ఠాగూర్ తదితరులు సమన్వయ పరిచారు.



# 23 సార్లు ఢిల్లీ వెళ్లి సీఎం జగన్మోహన్‌రెడ్డి సాధించిందేమిటీ?

- కేసుల మాఫీ, వ్యక్తిగత ప్రయోజనాలే మీకు ముఖ్యమా?
- విభజన చట్టం హామీల అమలు, రాష్ట్రాభివృద్ధి మీకు పట్టదా?
- జగన్ ప్రభుత్వంపై మండిపడ్డ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహాక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ



గుంటూరు (చైతన్యరథం) : "22 మంది లోక్‌సభ ఎంపీలు, 9 మంది రాజ్యసభ సభ్యులు కలిపి పార్లమెంటులో నాలుగవ అతిపెద్ద పార్టీగా ఉన్న వైసీపీ ఈ నాలుగు ఏళ్లలో విభజన చట్టం హామీల అమలులో కానీ, రాష్ట్రానికి కొత్తగా సాధించిన ప్రాజెక్టులు, నిధులు కానీ శూన్యం. విభజన అనంతరం రాష్ట్రానికి రావలసిన ప్రత్యేకహెూదా, హామీల అమలు, రైల్వే జోన్, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు నిధులు, కడప ఉక్కు పరిశ్రమ, పెట్రో వర్సిటీ, విశాఖ - చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ వంటి అంశాల సాధన కోసం వైసీపీ ఎంపీలు చేస్తున్న ప్రయత్నం ఏంటీ? సాధించిందేమిటీ? ఇప్పటికే 23 సార్లు ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రానికి ఏం సాధించారో చెప్పాలి" అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహాక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ ప్రశ్నించారు. ఈ మేరకు గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... "ప్రత్యేక హెూదా కోసమంటూ 2018లో రాజీనామాల పేరుతో హడావుడి చేసి దీక్షకు దగిని వైసీపీ ఎంపీలు అధికారంలోకి వచ్చాక హెూదా గురించి ఒక్కరోజు కూడా కేంద్రాన్ని ఎందుకు నిలదీయలేదు? టీడీపీ హయాంలో రూ.55,548 కోట్లతో పోలవరం ప్రాజెక్టు డీపీఆర్ సిద్ధం చేసి టెక్నికల్ కమిటీ, కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ సలహా కమిటీ 2019 ఫిబ్రవరిలోనే ఆమోదించినా అనేక విమర్శలు చేసిన జగన్‌రెడ్డి.. ఇప్పుడు అదే మొత్తాన్ని కేంద్రం వద్ద నాలుగేళ్ల నుంచి ఆమోదముద్ర వేయించుకోవడానికి తిరుగుతూనే ఉన్నారంటే అది ఆయనలోని చేతగానీతనం కాదా? షెడ్యూల్ 9,10 కింద ఉన్న రూ.1లక్షా42 వేల కోట్ల విలువైన 142 సంస్థల పంపిణీ కోసం ఒక్కరోజు కూడా ముఖ్యమంత్రి ప్రయత్నించలేదు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తనపై ఉన్న కేసుల మాఫీ కోసమే ఢిల్లీ పర్యటనలు చేస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రగల్భాలు పలికి అధికారంలోకి రాగానే కప్పదాటు వైఖరితో కాలయాపన చేస్తున్నారు. 25మంది ఎంపీలను వైసీపీకి ఇస్తే కేంద్రం మెడలు వంచుతానని, కేసీఆర్ సహాయంతో పక్క రాష్ట్రాల ఎంపీలతో కలిసి రాష్ట్రానికి ఏది కావాలంటే అది తెస్తానని చెప్పిన జగన్... ఇప్పుడు మోదీ ఎదుట మెడ పైకెత్తడానికే బెంబేలెత్తుతున్నారు. మోదీ ప్రభుత్వానికి భారీ మెజార్టీ ఉన్నందున తానేమీ చేయలేనని, అవకాశం ఉన్నప్పుడల్లా మోదీకి విజ్ఞప్తి చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి... ఢిల్లీ పర్యటనలో ఆ పనికూడా చేయలేకపోవడం సిగ్గుచేటుగా అనిపించడం లేదా? ఢిల్లీ పర్యటనకు వెళ్లిన జగన్ కేసుల మాఫీ గురించి ప్రయత్నాలు చేస్తున్నాడే తప్ప హెూదా, రాష్ట్ర సమస్యల గురించి పట్టించుకోవడం లేదు. మోదీని కలిసిన తరువాత మీడియాతో మాట్లాడకుండానే అమరావతికి రావడంలో అంతర్యమేమిటో జగనే చెప్పాలి." అని మోహనకృష్ణ డిమాండ్ చేశారు.

జాతీయం

చైతన్యరథం

# అజిత్ పవార్‌దే పై చేయి

## పార్టీ పేరు, గుర్తు కోసం ఈసీని ఆశ్రయించిన చీలిక వర్గం

ముంబై: మహారాష్ట్రలో నిలువునా చీలిన నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ)కి చెందిన రెండు వర్గాలు బుధవారం బల ప్రదర్శన నిర్వహించాయి. ఇందులో బాబాయ్ శరద్‌పవార్‌పై అబ్బాయి అజిత్ పవార్‌దే పై చేయిగా తేలింది. అజిత్ పవార్ ఏర్పాటు చేసిన సమావేశానికి పార్టీకి చెందిన మొత్తం 53 మంది ఎమ్మెల్యేల్లో 29 మంది హాజరయ్యారు. అదే సమయంలో పార్టీ అధ్యక్షుడు శరద్ పవార్ ఏరాటటు చేసిన సమావేశానికి 14 మంది ఎమ్మెల్యేలు హాజరయ్యారు. మరో 10 మంది తటస్థంగా ఉండిపోయారు. అయితే తమకు 40 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని చీలిక వర్గం నేత అజిత్ పవార్ స్పష్టం చేశారు. తన బాబాయ్ శరద్ పవార్ స్థాపించిన పార్టీ పేరు, దాని చిహ్నాం తమకే వస్తాయంటూ ఎన్నికల భారత ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించారు. దీనిపై శరద్ పవార్ వర్గం, ప్రతిస్పందిస్తూ, ఏదైనా



నిర్ణయం తీసుకునే ముందు తమ వాదనలు కూడా వినాలని ఎన్నికల కమిషన్‌ను అభ్యర్థించింది. ఆ మేరకు ఎన్నికల సంఘం ముందు ఒక పిటిషన్ దాఖలు చేసింది. 1999లో శరద్ పవార్ స్థాపించిన ఎన్‌సీపీ, గత వారం ఆయన సొంత అన్న కుమారుడు అజిత్ పవార్ తిరుగు బాటు కారణంగా నిలువునా చీలి పోయింది. అజిత్ పవార్‌తో సహా తొమ్మిది మంది ఎన్‌సిపి ఎమ్మెల్యేలు మహారాష్ట్ర ప్రభుత్వంలో మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రఫుల్ పటేల్, చగన్ భుజబల్, దిలీప్ వాల్సే పాటిల్ వంటి సీనియర్ పార్టీ నాయకులతో కలిసి, అజిత్ పవార్ తన వర్గాన్ని నిజమైన ఎన్‌సీపీ అని ప్రకటించారు. మరో పక్క శరద్ పవార్.. అజిత్ పటేల్‌తో పాటు లోక్‌సభ సభ్యుడు సునీల్ తట్కరేను పార్టీ నుండి బహిష్కరించారు. తనదే అసలైన ఎన్‌సీపీ అని పేర్కొన్నారు. తొమ్మిది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ రాహుల్ నార్వేకర్‌కు శరద్ పవార్ ఫిర్యాదు కూడా చేశారు.

బుధవారం బాంద్రాలోని ముంబై ఎడ్యుకేషన్ ట్రస్ట్ భవనంలో అజిత్ పవార్ నిర్వహించిన సమావేశానికి ముందు, చీలిక వర్గం ప్రముఖుడు, ఎంపీ ప్రఫుల్ పటేల్ మాట్లాడుతూ మెజారిటీ శాసనసభ్యుల మద్దతు తమకే ఉందని ప్రకటించారు. అజిత్ పవార్, ఇతర పార్టీ నాయకులతో కలిసి ముంబై ఎడ్యుకేషన్ ట్రస్ట్ బాంద్రాలో ఎన్‌సీపీ జెండాను ప్రదర్శించారు. అటు శరద్ పవార్ కూడా మెజారిటీ ఎమ్మెల్యేలు తన వెంటే ఉన్నారని ప్రకటించారు. పార్టీ మొత్తం తన వెంటే ఉందన్నారు.

**ముఖ్యమంత్రి కావాలనేది నా కోరిక: అజిత్ పవార్**

ఏదో ఒక రోజు మహారాష్ట్ర ముఖ్యమంత్రిని కావాలని ఆకాంక్షిస్తున్నట్లు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ) చీలిక వర్గం నేత అజిత్ పవార్ అన్నారు. తన బాబాయ్, పార్టీ అధినేత శరద్ పవార్‌కు ఇప్పుడు 83 సంవత్సరాలని, ఆయన ఇక విశ్రాంతి తీసుకుని కొత్త తరానికి అవకాశం ఇవ్వాలన్నారు. అయితే శరద్ పవార్ వయసు గురించి చేసిన వ్యాఖ్యలపై ఆయన కుమార్తె, ఎన్‌సీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుప్రియా సూలే సహా పలువురు నేతలు విమర్శలు గుప్పించారు.

# రేపు ప్రధానిచే రెండు వందేభారత్ రైళ్లు ప్రారంభం



న్యూఢిల్లీ: ఈ నెల 7న రెండు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రధాని నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించనున్నారు. గోరఖ్‌పూర్-లక్నో వందే భారత్ ఎక్స్‌ప్రెస్, మరియు జోధ్‌పూర్-సబర్మతి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రధాని ప్రారంభించనున్నారు. లక్నో-గోరఖ్‌పూర్ మార్గంలో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ఎనిమిది కోచ్‌ల రైలుగా ఉండే అవకాశం ఉంది. మరియు ఈ రైలు బాబా గోరఖ్‌నాథ్ నగరాన్ని రాముడి నగరం, అయోధ్య మరియు నవాబులనగరం లక్నోకి కలుపుతుంది. ఈ రైలు బస్తీలో కూడా ఆగుతుందని అధికారులు తెలిపారు. జోధ్‌పూర్-సబర్మతి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రాజస్థాన్, అహ్మదాబాద్ మధ్య కనెక్టివిటీని మెరుగు పరుస్తుంది. ఈ రైలు మార్గంలో పాలి, అబురోడ్,పాలన్‌పూర్, మెహసానా నగరాలను కలుపుతుంది.ఇది చారిత్రాత్మక నగరాలైన జోధ్‌పూర్, అహ్మదాబాద్‌లలోని ముఖ్యమైన పర్యాటక ప్రదేశాలకు కూడా ప్రయోజనం చేకూరుస్తుంది. ఈ రైలు దాదాపు 6.5 గంటల్లో 400 కి.మీల దూరాన్ని చేరుకునే అవకాశం ఉంది.

# ప్రధాని మోదీ వరంగల్ పర్యటన షెడ్యూల్

వరంగల్: ఈనెల 8న ప్రధాని మోదీ వరంగల్‌లో పర్యటించనున్నారు. ఈ మేరకు ఆయన పర్యటన షెడ్యూల్‌ఖరారైంది. మోదీ 8న ఉదయం దిల్లీ నుంచి బయల్దేరి 9.45గంటలకి హైదరాబాద్‌లోని హకీంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. 9.50 గంటలకు హెలికాప్టర్‌లో వరంగల్‌కు బయల్దేరతారు. 10.35కి అక్కడిహెలిప్యాడ్‌కు చేరుకుంటారు. 10.45 నుంచి 11.20వరకు వరంగల్‌లో పలు ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపనలు చేయనున్నారు. 11.30నుంచి మధ్యాహ్నం 12.10 వరకు బహిరంగసభలో మెదీ ప్రసంగిస్తా రు. అనంతరం 12.15కి వరంగల్ నుంచి హెలికాప్టర్‌లో బయల్దేరి 1.10గంటలకు హకీంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో రాజస్థాన్ పర్యటనకు ప్రధాని వెళ్లనున్నారు.



# ఢిల్లీ కోర్టులో లాయర్ల ఘర్షణ, గాల్లోకి కాల్పులు

న్యూఢిల్లీ: ఢిల్లీలోని తీస్ హజారీ కోర్టు కాంప్లెక్స్‌లో బుధవారం లాయర్లలో ప్రత్యర్థి గ్రూపుల మధ్య గొడవజరగడంతో వారిలో కొందరు గాలిలోకి కాల్పులు జరిపారని పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం,రెండు వేర్వేరు వర్గాల న్యాయవాదుల మధ్య వాగ్వివాదం జరిగింది, కొందరు గాలిలోకి కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఎవరికీ గాయాలు కాలేదని పోలీసులు తెలిపారు. ఢిల్లీ బార్ కౌన్సిల్ అధ్యక్షుడు కేకే మనన్ ఈ ఘటనను ఖండించారు. ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపిస్తామని చెప్పారు. ఆయుధాలకు లైసెన్స్ ఉందా లేదా అనేది విచారణలో తేలుతుంది. ఆయుధాలకు లైసెన్స్ ఉన్నప్పటికీ, న్యాయవాదులైనా, ఇతరులైనా సరే వాటిని కోర్టు ఆవరణలో లేదా చుట్టుపక్కల వాటిని ఉపయోగించకూడదన్నారు.

# తీస్తా సెతల్వాద్ మధ్యంతర బెయిల్ పొడిగింపు



న్యూఢిల్లీ: సామాజిక ఉద్యమకారిణి తీస్తా సెతల్వాద్‌కు మంజూరైన మధ్యంతర బెయిల్‌ను జూలై 19 వరకు సుప్రీంకోర్టు పొడిగించింది. 2002 గోధ్రా అనంతర అల్లర్ల కేసుల్లో అమాయకులను ఇరికించేందుకు కల్పిత సాక్ష్యాధారాలను సృష్టించారన్న ఆరోపణలపై లొంగిపోవాల్సిందిగా గుజరాత్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలకు వ్యతిరేకంగా ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కోర్టు విచారిస్తోంది. రెగ్యులర్ బెయిల్ కోసం ఆమె చేసిన పిటిషన్‌ను హైకోర్టు ఈ నెల 1న తిరస్కరించింది. దీంతో సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్‌తో ఆమె అరెస్టు ఆగిపోయింది. ఈ కేసు తదుపరి విచారణ 19వ తేదీన జరగనుంది.

చైతన్యరథం

# చైనాలో కుండపోత

## 15 మంది మృతి



బీజింగ్: నైరుతి చైనాలో కుండపోత వర్షం కారణంగా 15 మంది మృతి చెందగా, నలుగురు గల్లంతయ్యారు. నైరుతి చైనాలోని చాంగ్‌కింగ్ మునిసిపాలిటీలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా 15 మంది మరణించారు. మరో నలుగురు గల్లంతయ్యారని, స్థానిక అధికారులను ఉటంకిస్తూ చైనా వార్తా సంస్థ జిన్హువా తెలిపింది. ప్రజల భద్రత, ప్రాణ రక్షణకు అన్ని స్థాయిల్లోని అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని దేశాధ్యక్షుడు జీ జిన్‌పింగ్ మొదటి ఆదేశించారు. అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. సిచువాన్‌లో, ఈ నెలలో భారీ వర్షాల కారణంగా 4,60,000 మందికి పైగా ప్రభావితమైనట్లు అధికారులు తెలిపారు. దాదాపు 85,000 మంది ప్రజలు తమ ఇళ్ల నుండి తరలించారు. ఈ వారం దేశంలోని పర్వత ప్రాంతాలలో ఆకస్మిక వరదలు సంభవించే అవకాశం ఉంది అని అధికారులు తెలిపారు.

### నార్వేలో అపార ఫాస్ఫేట్

# రాక్ నిక్షేపాలు

నార్వే దేశంలో అపారమైన ఫాస్ఫేట్ రాక్ నిక్షేపాలు కనుగొన్నారు. ఈ నిక్షేపాలు రాబోయే 100 సంవత్సరాలలో సోలార్ ప్యానెల్లు, బ్యాటరీల తయారీలో ప్రపంచ డిమాండ్‌ను తీర్చగలవని నార్వేజియన్ మైనింగ్ కంపెనీ ప్రకటించింది. ఈ ఖనిజ నిక్షేపాల మొత్తం కనీసం 7000 కోట్ల టన్నుల మేరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ లెక్క 2022లో విడుదలైన జియోలాజికల్ సర్వే నివేదిక వేసిన 7100 కోట్ల టన్నులు అంచనాకు చాలా దగ్గరగా ఉంది. నైరుతి నార్వేలో, టైటానియం, వెనాడియం వంటి ఇతర వ్యూహాత్మక ఖనిజాల నిక్షేపాలు ఉన్న ప్రాంతంలోనే ఫాస్ఫేట్ రాక్ నిక్షేపాలు కనుగొన్నారు.

### మెక్సికన్ పారిశ్రామిక ప్రాంతంలో

# ఆరుగురు కాల్చివేత

మెక్సికో: మెక్సికోలోని ఈశాన్య నగరమైన మాంటెర్రీలో ఇద్దరుమహిళలతో సహా ఆరుగురు వ్యక్తులు కాల్చి చంపబడ్డారు, మాంటెర్రీ నగరం పలు ప్రధాన అంతర్జాతీయ సంస్థలకు నిలయంగా ఉంది. ఈ నగరంలో మాదకద్రవ్యాల ముఠాల ఆగడాలు కూడా ఎక్కువే. ఇక్కడ తరచూ మాదకద్రవ్యాల ముఠాల మధ్య ఘర్షణలు జరుగుతుంటాయి. రాష్ట్ర ప్రాసిక్యూటర్ కార్యాలయం ప్రకారం, బాధితుల మృతదేహాలు నివాస ప్రాంతంలో వదిలివేయబడ్డాయి, వారిలో ఎక్కువ మంది చేతులు కట్టేసి ఉన్నాయి. తుపాకీ కాల్పుల శబ్దాలు విన్న స్థానిక నివాసితులు అర్ధరాత్రి తర్వాత పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ హత్యలు కూడా ఈ ముఠాల మధ్య ఘర్షణల ఫలితమేనని పోలీసులు అనుమానిస్తున్నారు. న్యూవో లియోన్ రాష్ట్రంలో అమెరికా సరిహద్దు నుండి 160 కిలోమీటర్ల(100 మైళ్ళు) దూరంలో ఉన్న మాంటెర్రే నగరం కొత్త విదేశీ పెట్టుబడుల ఆకర్షణలో ముందంజలో ఉంది. పారిశ్రామికంగా కూడా వేగంగా వృద్ధి చెందుతోంది. ఎలక్ట్రిక్ కార్ల దిగ్గజం టెస్లా ఈ నగరం వెలుపల ఒకపెద్ద కొత్త కర్మాగారాన్ని నిర్మించాలని యోచిస్తోంది. అమెరికా కంపెనీల విధానాల్లో భాగంగా టెస్లా కంపెనీ తన ఉత్పత్తి స్థలాలను తమ స్వదేశీ మార్కెట్‌కి దగ్గరగా ఏర్పాటు చేస్తోంది. మెక్సికో 2006లో మాదకద్రవ్యాల అక్రమ రవాణాను ఎదుర్కోవడానికి వివాదాస్పద సైనిక చర్యను ప్రారంభించిన తరువాత దేశంలో 3,50,000 కంటే ఎక్కువ హత్యలు నమోదయ్యాయి. వాటిలో ఎక్కువ భాగం వ్యవస్థీకృత నేరాలకు కారణమయ్యాయి.

# దాడులు ముగిశాయి: ఇజ్రాయెల్

### 12 మంది మృతి



అక్రమిత వెస్ట్ బ్యాంక్‌లోని జెనిన్ శరణార్థి శిబిరంపై తమ దాడులు ముగిశాయని ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. తమ సైనికులందరినీ ఉపసంహరించుకున్నట్లు బుధవారం తెలిపింది. దాడుల లక్ష్యం నెరవేరిందని చెప్పింది. ఈ దాడుల్లో 12 మంది పాలస్తీనియన్లు మృతి చెందగా 300 మందిని ఇజ్రాయెల్ సైన్యం అదుపులోకి తీసుకుంది. ఇజ్రాయెల్ దాడుల సమయంలో పారిపోయిన నివాసితులు తిరిగి రావడంతో శరణార్థి శిబిరంలో రోజువారీ జీవితం క్రమంగా సాధారణ స్థితికి చేరుకుందని చెప్పారు. గత సోమవారం, ఇజ్రాయెల్ సైన్యం జెనిన్ శరణార్థుల శిబిరంలో వైమానిక దాడులతో ప్రధాన దాడిని ప్రారంభించింది. ఇజ్రాయెల్ దాడి జెనిన్‌లో 12 మంది పాలస్తీనియన్ల మరణానికి కారణమైంది మరియు శరణార్థి శిబిరం అంతటా సామూహిక విధ్వంసంతో పాటు 100 మందికి పైగా గాయపడ్డారని పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇజ్రాయెల్ దాడిని తుర్కియే, జోర్డాన్, ఈజిప్ట్, ఇండోనేషియా, తదితర ఇస్లామిక్ దేశాలు తీవ్రంగా ఖండించాయి.

# డ్రోన్ దాడుల వెనుక అమెరికా, నాటో: రష్యా



మాస్కో: రష్యా భూభాగంపై డ్రోన్‌దాడుల వెనుక అమెరికా, నాటో ఉన్నాయని రష్యా ఆరోపించింది. అమెరికా, నాటో సాయం లేకుండా రష్యా భూభాగంపై డ్రోన్ దాడులు చేయటం ఉక్రెయిన్‌కు సాధ్యం కాదని మాస్కో పేర్కొంది. మంగళవారం రాజధాని మాస్కో సమీపంలో ఐదు డ్రోన్‌లను కూల్చివేసినట్లు రష్యా పేర్కొంది. ఈ డ్రోన్ దాడులను నిర్వహించడానికి తొలుత ఉగ్రవాద చర్యగా పేర్కొన్న రష్యా తరువాత ఆ పదాన్ని ఉపసంహరించుకొంది. ఉక్రెయిన్ డ్రోన్ ఆపరేటర్లకు అమెరికా, పశ్చిమ దేశాలుశిక్షణ ఇస్తున్నాయి. అలాంటి నేరాలకు పాల్పడేందుకు అవసరమైన నిఘాను అందజేస్తున్నాయని రష్యా విదేశాంగ మంత్రిత్వశాఖ పేర్కొంది. ఇటీవల రష్యాపై ఉక్రెయిన్ భూభాగం నుండి తరచూ డ్రోన్ దాడులు జరుగుతున్నాయి. మంగళవారం తెల్లవారుజామున జరిగిన దాడుల వల్ల ఎలాంటి ఆస్తి నష్టం, ప్రాణనష్టం జరగలేదని రష్యా సైన్యం తెలిపింది. మొత్తం ఐదు డ్రోన్‌లను కూల్చివేశామంది. నుకోవా అంతర్జాతీయ విమానాశ్రయం నుండి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న కుబింకా వద్ద ఒక డ్రోన్‌ను కూల్చి వేసిన సందర్భంగా విమాన ట్రాఫిక్‌కు కొద్దిసేపు అంతరాయం కలిగింది. మరోవైపు తమ దేశంలోని తూర్పు ఖార్కివ్ ప్రాంతంలోని పెర్వోమైస్కీ పట్టణంలో రష్యా జరిపిన దాడిలో 12 మంది చిన్నారులు సహా 43 మంది గాయపడ్డారని ఉక్రెయిన్ తెలిపింది.

# ఇది రాష్ట్రమా?

# రావణ కాష్టమా?



ఒంగోలులో 15 రోజుల పాటు, **బాలికను బంధించి లైంగిక దాడి** — మొన్న

పెనుగొండలో మైనారిటీ బాలిక కనిపించటం లేదని, రోడ్డెక్కి తండ్రి ఆందోళన — నిన్న

అద్దంకిలో కుటుంబాన్ని **స్టేషన్‌కి పిలిచి ఇల్లు కూల్చివేత** — నేడు



**4 ఏళ్ళ నరకం..**

## ఠాణాకు పిలిపించారు.. గూడు కూల్చేశారు

- కుటుంబం మొత్తాన్ని స్టేషన్‌కు రమ్మని కబురు
- అదే సమయంలో వారి ఇల్లు, ప్రహరీ కూల్చివేత
- పోలీస్‌స్టేషన్ వద్ద మహిళ ఆత్మహత్యాయత్నం





చికిత్స పొందుతున్న వెంకాయమ్మ ★ ఆసుపత్రి వద్ద రోదిస్తున్న భర్త శ్రీనివాసరావు, కుమార్తెలు